కరీంనగర్ వార్త
శుక్రవారం 18, నవంబర్ 2022 16 పేజీలు

## బాలలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దండి

జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



16లో...




# అంపశయ్యపై సింగరేణి

2 లో..

**కొత్తవి రావు.. పాతవి పోవు**

**ఇది కేంద్రం పాలసీ**

**తెలంగాణలో మాయం కానున్న సింగరేణి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ సంస్థ పేరు రానున్న కాలంలో మాయం కానుంది. కేంద్ర ప్రభుత్వం తాను రూపొందించిన విధానాలు ఆ దశలోనే అమలు జరుగుతున్నాయి. సింగరేణి సంస్థను నిజంగానే కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం లేదు. ఎందుకంటే ఇటీవల రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్)ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ సందర్భంగా రామగుండం వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ సింగరేణి కార్మిక వర్గం సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తారని ప్రచారం ఉధృతంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి ఆ బహిరంగ సభలో ఒక క్లారిటీ మాత్రం ఇచ్చారు. అదేమంటే సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేట్ పరం కేంద్ర ప్రభుత్వం చేయదు. ఆ ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదని, భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఆలోచన భాజాపా ప్రభుత్వానికి రాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తేల్చి చెప్పారు. ఇది విన్న కార్మిక వర్గం ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రకృతి వనాలకు తాళాలు




2 లో..



**కోనరావుపేట, ప్రభాతవార్త:** పల్లెలను దేశానికి పట్టు కొమ్మల్లాగా తీర్చిదిద్దేలా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పల్లెలన్నీ ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్య ఉంటుందని, ఊరుకో పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ వనాల్లో పలు రకాల మొక్కలను పెంచి, ఆహ్లాదాన్ని అందించేందుకు నిధులను కేటాయించింది. వీటిని నిర్మాణాలను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసినప్పటికి, అధికారుల నిర్లక్ష్యంతో నిర్వహణ గాలికి వదిలారు. దీంతో ప్రతి ఊర్లో ప్రకృతి వనాలకు తాళాలు దర్శనమిస్తున్నాయి.

**తెరిచేదేప్పుడు... ఆహ్లాదం ఆస్వాదించేదేప్పుడు**

**నిర్వహణ గాలికి, అధ్వాన్నంగా వనాలు**

**పట్టించుకునే వారే కరువు**

**ఆహ్లాదానికి దూరంగా వనాలు**

**లక్షల సొమ్ము దుర్వినియోగం**

**ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల నిర్లక్ష్యం**

## ప్రేమ వ్యవహారమే యువకుడి ప్రాణం తీసింది

**చెల్లిని ప్రేమించాడని యువకుడి గొంతు కోసి హత్య చేసిన అన్న**

**పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

జమ్మికుంట, ప్రభాత వార్త: చెల్లిని ప్రేమించాడన్న కోపంతో ఓ అన్న తన బంధువైన యువకుడిని కత్తితో గొంతు కోసి అతి కిరాతంగా హత్య చేసిన సంఘటన జమ్మికుంట పట్టణంలో కలకలం రేపింది.

8లో...



మంద సంతోష్ (ఫైల్ ఫోటో)

## ఆ రాత్రి విద్యార్థులు బయటకు ఎందుకు వచ్చారు..?

**వ్యవసాయ కళాశాల విద్యార్థులకు యాక్సిడెంట్... తీవ్ర గాయాలు**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణం సర్దాపూర్‌లో గల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను 2014లో మంత్రి చేతుల మీదుగా కాలేజీని ప్రారంభించారు. కాలేజీ విద్యార్థులకు పర్యవేక్షణ లేక అర్ధరాత్రి కాలేజీ హాస్టల్ నుండి బయటకు వచ్చి ఆరుబయట, రోడ్ల వెంట తిరుగుతున్నారు.



2లో...

## టిఆర్ఎస్‌ను గెలిపించి ప్రజలు నరకం చూస్తున్నారు

8 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు నరకం చూస్తున్నారని వైఎస్సార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం శంకరపట్నం మండలం కేశవపట్నం, తాడికల్ గ్రామాల్లో ప్రజా ప్రస్తాన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ... బంగారు తెలంగాణను బ్రతుకులేని తెలంగాణగా మార్చిన ఘనత సిఎం కేసీఆర్‌దేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌కి ఓట్లు వేసినందుకు నరకం చూస్తున్నారని అన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు.



- ప్రజలను నమ్మించి కేసీఆర్ మోసం చేశాడు
- 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు
- ఉద్యోగాలు లేక నిరుద్యోగుల ఆత్మహత్యలు
- ఏ సామాజిక వర్గానికి న్యాయం చేశాడు కేసీఆర్..?
- ప్రతిపక్షాలు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నాయి
- వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

# అంపశయ్య పై సింగరేణి

మొదటి పేజీ తరువాయి...

ఇక మా సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ కావని, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెద్ద బహిరంగ సభలో ప్రకటించారని సంతృప్తి చెందారు. వాస్తవానికి ఈ మాటనే కార్మిక వర్గం మంచిగా గమనించాలి. సింగరేణి బొగ్గు బాయిలను ప్రైవేట్ చేయరు. కానీ సింగరేణి కాలరీస్ సంస్థకు కొత్తగా బొగ్గు గనులను కేటాయించరు. ఉన్న గనులు పోవు, మరి కొత్త గనులు రావు. ఈ పరిస్థితులలో సింగరేణి బొగ్గు గనులు ఎంత కాలం మనుగడలో ఉంటాయి అనే కోణంలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. కోయగూడెం కొత్త సంస్థకు కేటాయింపు: కోయగూడెం బ్లాక్ 3 బొగ్గు గనిని కేంద్ర ప్రభుత్వం ఆరో కోల్ ప్రైవేట్ లిమిటెడ్ భూగర్భ గనుల కంపెనీకి కేటాయించారు. సింగరేణి కాలరీస్ సంస్థకు తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం తదితర జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. రాష్ట్రంలో ఈ నాలుగు జిల్లాలో బొగ్గు నిక్షేపాలు అమితంగా ఉన్నట్లు భూగర్భ పరిశోధన శాఖ తెలిపారు. మరో వంద సంవత్సరాలకు సరిపోయే బొగ్గు నిల్వలు ఉన్నాయి. ప్రస్తుతం సంవత్సరానికి 740లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యంతో 11 డివిజన్లలో జాతీయ అంతర్జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్నారు. అలాగే సింగరేణి కాలరీస్ సంస్థకు దాదాపు 130 సంవత్సరాలపైబడిన సుదీర్ఘ చరిత్ర ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఈ సంస్థ కొనసాగుతూ గడిచిన 24 సంవత్సరాలుగా వరుస లాభాలను సాధిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థగా కొనసాగుతుంది. ఇంత సుదీర్ఘ అనుభవం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థ ఉమ్మడి ప్రభుత్వాల వాటా కలిగి ఉన్న సింగరేణి సంస్థను కాదని నూతన బొగ్గు ఉత్పాదక సంస్థకు కోయగూడెం మైన్ బ్లాక్ ఎందుకు కేటాయించారన్నది బొగ్గు గనుల కార్మికులలో, కార్మిక సంఘాల ప్రతినిధులలో ప్రధానమైన చర్చనీయాంశంగా తయారైంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 82 బొగ్గు గనులు ఉన్నాయి. అందులో సింగరేణిలో ఇప్పటి వరకు 40 బొగ్గు గనులు ఉన్నాయి. మిగిలిన 42 బొగ్గు బ్లాక్‌లను వేలం వేసి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఒక ప్రభుత్వ రంగ సంస్థతో పోటీ పడి ఆ బొగ్గు గనులను పొందడం ఒక ప్రైవేట్ సంస్థకు చాలా సులభంగా ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వ రంగ సంస్థలో పని చేసే కార్మికులకు సగటున వారి నెలసరి వేతనం 50 నుంచి 60వేల రూపాయల వరకు ఉంటుంది. అదే ఒక ప్రైవేట్ సంస్థలో పని చేసే కార్మికుని వేతనం సగటున 20 నుంచి 30వేల రూపాయలు ఉంటుంది. ఒక ప్రభుత్వ రంగ సంస్థలో ఉత్పత్తి చేసిన బొగ్గును ధర పెంచేందుకు అధికారం ఉండదు. ఇక ప్రైవేట్ బొగ్గు గనులలో ఉత్పత్తి చేసే బొగ్గు ధర ఆ యాజమాన్యం ధరలను నిర్ణయించే అధికారం వారికి ఉంటుంది. తర్వాత బొగ్గు సరఫరా కూడా కేంద్ర



ప్రభుత్వం సూచిస్తుంది. ప్రభుత్వం నిర్ణయం ప్రకారమే బొగ్గు సరఫరా చేయాలి. ప్రైవేట్ యాజమాన్యం వారు సాధించిన బొగు వారి ఇష్టమైన ధరకు వారు అమ్ముకునే అవకాశం ఉంది. అంటే రానున్న కాలంలో ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాక్‌లు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సింగరేణి సంస్థకు ఏ ఒక్క బొగ్గు బ్లాక్ వచ్చే అవకాశాలు పూర్తిగా లేవని చెప్పవచ్చు. ఇక రానున్న కాలంలో సింగరేణి 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఉత్తదేనా? ఈ లెక్కన సింగరేణి కాలరీస్ సంస్థలో ఇక రోజు రోజు ఉత్పత్తి సామర్థ్యం పెరగడం కాదు రోజు రోజుకు తగ్గిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ రెగ్యూలేటరీ అథారిటీ (ఎన్ఎండిఆర్ఎ) అని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని కూడా తీసుకు వచ్చింది. ఈ రెగ్యూలేషన్ ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలో భూగర్భ ఖనిజ సంపద కలిగి ఉన్న ఆ సంపదను దేశ ప్రజల అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఆ సంపదను తీసుకునే సర్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వం కలిగి ఉంటుంది. అంటే తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు గనుల నిర్వహణ కోసం సింగరేణి సంస్థకు డైరెక్ట్‌గా ఇవ్వకుండా బహిరంగ వేలం వేసి అందులో నిర్ణయించిన ప్రకారం వేరే బొగ్గు ఉత్పత్తి సంస్థలకు అప్పగించే సర్వ అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉంటాయి. అంటే రానున్న కాలంలో సింగరేణి కాలరీస్ సంస్థ మాయం అయ్యే అవకాశాలు స్పష్టంగా దీంతో కనిపిస్తున్నాయి. జరిగితే అంతా జరిగిపోయాక ఇప్పుడు మన ఆందోళనలు ఎందుకు అని పరిశీలకులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. 2017లో మన పార్లమెంట్‌లో ఈ ఎన్ఎండిఆర్ఎ రెగ్యూలేషన్ వచ్చింది. ఆ రోజులలో మన తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంట్ సభ్యులుగా ఆనాడు బోయినపల్లి వినోద్ కుమార్, కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్ తదితర ప్రముఖులున్నారు. ఒక పార్లమెంట్‌లో ఏదైనా ఒక చట్టం తీసుకు వచ్చే ముందు పార్లమెంట్ సభ్యులకు ఇరవై రోజుల ముందు ఆ బిల్లుకు సంబంధించిన వివరాలు ఇస్తారు. మరి మన తెలంగాణ పార్లమెంట్ సభ్యులు ఏ విధంగా స్పందించారు దానికి సమాధానం ఏమి వచ్చిందనేది ఆ పార్లమెంట్ సభ్యులు చెప్పాల్సిన అవసరం ఉంది.

# ప్రకృతి వనాలకు తాళాలు

మొదటి పేజీ తరువాయి...



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించి, వనాల నిర్మాణ పనులు చేపట్టారు. కొన్ని గ్రామాల్లో 2 వేల మొక్కలతో, మరి కొన్ని గ్రామాల్లో 4 వేల మొక్కలతో వనాల నిర్మాణం పనులు పూర్తి చేశారు. చిన్న పల్లె ప్రకృతి వనాలకు రూ. 3లక్షలు, పెద్ద వనాలకు రూ.7 లక్షల వరకు వ్యయంతో మొక్కల పెంపకం చేపట్టారు. 2020-21లో ప్రారంభించిన పల్లె ప్రకృతి వనాల్లో పూర్తి స్థాయిలో పలు రకాల మొక్కల పెంచడంతో ఆవికాస్త ఏపుగా పెరిగాయి. కానీ వాటిని ఇప్పటి వరకు స్థానికులు సందర్శించిన దఖాలాలు కనిపించడం లేదు. ఉదయం, సాయంత్రం పూట అందులో వాకింగ్ చేసేందుకు ట్రాక్‌లు నిర్మించడంతో, ఆ మొక్కల నుంచి స్వచ్ఛమైనా గాలి పీల్చుకుంటూ వాకింగ్ చేసే సౌకర్యం కల్పించారు. కానీ లక్ష్యం మంచిగా ఉన్నప్పటికి, ఆచరణ సాధ్యం కావడంతో ఆవికాస్త నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా వనాల్లో పెరిగిన మొక్కలను సంరక్షించడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహించడంతో ఎండిపోయే పరిస్థితి నెలకొంది. కొన్ని వనాల్లో మొక్కలు విరిగినప్పటికి పట్టించుకునే వారే కరువయ్యారు. వాటి స్థానంలో కొత్తవి నాటే పరిస్థితి లేకుండా పోయింది. మల్కాపేటలో ప్రకృతి వనానికి స్థలం లేదని, గుట్టకు వైకుంఠదామం దగ్గర ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతి వనంకు వెళ్లాలంటే వైకుంఠదామం ద్వారం వెళ్లాల్సి ఉంది. అంతేకాకుండా ఆ గుట్టకు పల్లె ప్రకృతి అనవాలు మాత్రం కనిపించడం లేదు. దీంతో ఆ గ్రామంలో పల్లె ప్రకృతి ఉందనే విషయం తెలియని పరిస్థితిలో ఉంది. పాలకుల నిర్లక్ష్యంతో పాటు అధికారులు దాని నిర్వహణను మాత్రం గాలికి వదిలారు. దానికి స్వాగత గేటు సైతం ఏర్పాటు చేయకపోవడంతో పాలకులు, అధికారుల శ్రద్ధ ఎంతో ఉందో అర్థమవుతుంది. రామన్నపేటలో ప్రకృతి వనంలో చెట్ల కొమ్మలు విరిగి పడ్డ పట్టించుకునే వారే కరువయ్యారు. ఒకటి, రెండు చోట్ల మాత్రమే వనాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ తాళాలు తీసి ఉంటున్నాయి. మిగితా వనాలు ప్రజలకు ఆహ్లాదాన్ని అందించకుండా అమడదూరంలో ఉన్నాయి. రెండేళ్ల ఏళ్ల పాటు ఈజీఎస్ అధికారులు నిర్వహణ బాధ్యతలు తీసుకోని, ప్రస్తుతం పంచాయతీలకు అప్పగించడంతో వాటిని నిర్వహణ భారం మాత్రం గాలికి వదిలారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం లక్ష్యం కాస్త నీరుగారిపోతుంది. ఇప్పటికైనా పల్లె ప్రకృతి వనాల తాళాలు తీసి, స్థానికులకు అందుబాటులో తీసుకరావాలనీ స్థానికులు కోరుతున్నారు.






# ఆ రాత్రి విద్యార్థులు బయటకు ఎందుకు వచ్చారు..?

మొదటి పేజీ తరువాయి...



ఇదే నెలలో నవంబర్ 3వ తేదీ రోజున కాలేజీ ముగ్గురు విద్యార్థులు కాలేజీ హాస్టల్లో నుండి రాత్రి బయటకు వచ్చారు. అందులో ఒక విద్యార్థి ఆరోజు పుట్టినరోజు అని సమాచారం. ముగ్గురు ఒకే బైక్‌పై వెళ్తుండగా పెద్దూరు శివారులో ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి పడిపోయారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వారికి తీవ్ర గాయాలు కావడంతో నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్లకు సిబ్బందికి వీరి వివరాలు చెప్పడానికి నిరాకరించారు. ఆ రాత్రి వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి రప్పించుకుని హాస్టల్‌లో అడ్మిట్ కాకుండా వెళ్లిపోయారు. విద్యార్థులకు యాక్సిడెంట్ అయని విషయం మరుసటి రోజు తెల్లారి కూడా లెక్చరర్లకు తెలియకపోవడం విస్మయాని న్ కలిగిస్తుంది. ఆ రాత్రి విద్యార్థులు బయటకు ఎందుకు వచ్చారు...! వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులను పర్యవేక్షించాల్సిన వార్డెన్ లేకపోవడమా... రాత్రి నైట్ డ్యూటీలో ఉన్న ఉద్యోగి లోపమా...? తెలియాల్సి ఉంది. కళాశాలలో ఉండాల్సిన విద్యార్థులు బయటకు ఎందుకు వచ్చారు...? కాలేజీలో కొందరు విద్యార్థుల ప్రవర్తన మంచిగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ వారిని హాస్టల్ నుంచి వెళ్లగొట్టడంతో బయట ప్రైవేటు గదులు తీసుకొని ఉంటున్నారు. ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్లు కాలేజీ విద్యార్థులను 24 గంటలు పర్యవేక్షణ చేస్తున్నామని చెప్తున్నారు కానీ కాలేజీ విద్యార్థులు బయటకు ఎలా వస్తున్నారు వారికే తెలియాలి... ఇకనైనా విద్యార్థులు బయట తిరగకుండా పర్యవేక్షించాలని ప్రజలు అంటున్నారు.

**తల్లిదండ్రులతో మీటింగ్...:** కళాశాలలో గురువారం రోజు కాలేజీ ప్రిన్సిపాల్ తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. ఆరోజు విద్యార్థులు తీసుకెళ్లిన బైక్ విద్యార్థి వారి తల్లిదండ్రులను కాలేజీకి పిలిపించారు. ఈ విషయంపై కాలేజీ ప్రిన్సిపాల్‌ను వివరణ అడుగగా ఆరోజు ఇద్దరు లెక్చరర్లు నైట్ డ్యూటీలో ఉన్నారు. విద్యార్థులు ఎలా వెళ్లారో మాకు కూడా తెలియదు. మాకు కూడా ఫ్యామిలీస్ ఉంటాయి. విద్యార్థులు చదువుకోవడానికి వచ్చారు. ఇలా చేస్తారని అనుకోలేదు వారికి కూడా తెలియాలి వారు కూడా పెద్ద పిల్లలే కదా అని అన్నారు. ఇదే సంఘటనపై విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇక నుండి అయినా విద్యార్థులను హాస్టల్ నుండి బయటకు రాకుండా పర్యవేక్షించాలి.

# ఎల్ఓసీ అందించిన మంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, నవంబరు17 ప్రభాతవార్త :**

మండలంలోని తొర్రూరు గ్రామ వార్డుసభ్యుడు బి.భద్రయ్య తల్లి వీరలక్ష్మీ అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రి వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1.50లక్షలు ఎల్ఓసీని గురువారం పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.పుస్కూరి శ్రీనివాసరావు, టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలను సందర్శించిన అధికారి

**కేసముద్రం, నవంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని కల్వల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ మోడల్‌స్కూల్‌ను జిల్లా బాలికల అభివృద్ధి అధికారి విజయకుమారి గురువారం సందర్శించారు. మోడల్‌స్కూల్‌లోని వసతి గృహాన్ని ప్రారంభించకపోవడం పట్ల ఇటీవల గ్రామ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గురువారం జిల్లా అధికారిణి సందర్శించారు. వసతిగృహాన్ని ప్రారంభించకపోవడానికి గల కారణాల గురించి ఆరా తీసారు. ఈ సందర్భంగా అధికారిని విజయకుమారి మాట్లాడుతూ వసతిగృహ భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధి సిఎం కెసిఆర్ లక్ష్యం

## ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సిఎం కెసిఆర్ లక్ష్యంగా షాదీముబారక్,కళ్యాణలక్ష్మి పథకాలతో ఆడబిడ్డల ముఖంలో సంతోషాన్ని నింపారని జిల్లా జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని గ్రామాల ఆడ పడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన. లబ్ధిదారులకు జగిత్యాల పట్టణ దేవిశ్రీ గార్డెన్స్‌లో గురువారం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అంద జేశారు.ఈ సందర్భంగా జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని జగిత్యాల అభివృద్ధి ప్రధాత,శాసనసభ్యులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అని అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్‌లో జగిత్యాల అర్బన్,రూరల్ మండలంకు చెందిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు మంజూరైన 85 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే, జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. ఆడపిల్ల పుడితే అరిష్టంగా భావించిన కుటుంబాలు నేడు టిఆర్ఎస్ తల్లి గర్బం నుండి మొదలు కొని ఆడపిల్ల మెట్టినింటికి వెళ్లి పిల్లా పాపలతో కలకాలం ఉండే వరకు ప్రభు త్వం తోడుగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ నక్కల రాధ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్‌లు మహిపా ల్‌రెడ్డి, సందీప్‌రావు,జిల్లా రైతుబందు సమితి సభ్యులు బాల ము కుందం, కట్ట రాజేంధర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మహేష్, కౌన్సిలర్‌లు చాంద్‌పాషా, పద్మసింగ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద ్‌రావు, ఉప అధ్యక్షులు నాగిరెడ్డి గంగారెడ్డి,ఎ మ్మార్వో నవీన్,సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది

## - కౌన్సిలర్ కొట్టె అశోక్

చొప్పదండి ప్రభాతవార్త:



సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని వైద్య రంగంలో రాణించి పేరు ప్రఖ్యాతాలను సంపాదిస్తే వారి తల్లిదండ్రులకు గుర్తింపునిచ్చినట్లు అవుతుందని చొప్పదండి 1వ వార్డు కౌన్సిలర్ కొట్టెఅశోక్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోనిమునిగాల శ్రీనివాస్ రాధ దంపతుల కుమారుడు మునిగాల సృజన్ ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందిన సందర్భంగా మునిగాల శ్రీనివాస్ 10వ తరగతి బృందం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతం నుంచి కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యనభ్యసించి వైద్య సీటును కైవసం చేసుకోవడం హర్షనియమని అన్నారు. ఈ సందర్భంగా వైద్య సీటును సంపాదించిన మునిగాల సృజన్ మాట్లాడుతూ గ్రామానికి పేరు తీసుకుని వచ్చి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకువస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సందనవేని కుమారస్వామి, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, మంద రాజేష్, చేపూరి గోపి, రవీందర్, తాళ్లపల్లి గంగయ్య, ఎల్లారం శ్రీనివాస్ రెడ్డి, బండారి రాజేశం, ఎండి నాసర్, మునిగాల శంకరయ్య, తదితరులు పాల్గోన్నారు.

# డిప్తిరియా వ్యాధి రాకుండా వ్యాక్సినేషన్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో డిప్తిరియా వ్యాది రాకుండా వ్యాక్సి నేషన్ కార్య క్రమం ఎన్ఎస్ఎస్ ఆద్వ ర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా వ్యాదులు ప్రభల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎఎన్ఎం పుష్పలత వ్యాక్సినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ. శరత్‌బాబు,ఎ. లక్ష్మణ్ కుమార్, కనుకయ్య, రాజేశం, శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్‌ప్రొగ్రాం ఆఫీసర్ సబితారాణి, ఐలయ్య, మనోహరస్వామి, భరణి, అద్యాపక అద్యాపకేతర బృందం పాల్గోన్నారు.

# పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని పైడిమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేమిళ్ళ మల్లారెడ్డి,రమేష్‌ల తండ్రి ఇటీవలమరణించగా అదే గ్రామనికి చెందిన కట్కం రాజు కూతురు,మరణించగా జోగిన్‌పల్లి మాజీ సర్పంచ్ పల్లికొండ నరేష్ తల్లి మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు.అయన వెంట సర్పంచ్ దమ్మ భీమారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జనార్ధన్,యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్‌రెడ్డి,కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోహన్‌రెడ్డి,స్వామిరెడ్డి,శ్రీను,రాంమోహన్,తదితరులు పాల్గొన్నారు

# నూతన మార్కెట్ కమిటి చైర్మెన్‌కు సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య టిఆర్ఎస్ నాయకులు జక్కుల అనిల్ ఆద్వర్యంలో చొప్పదండి మార్కెట్ కమిటికి నూతనంగా ఎన్నుకోబడిన చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, డైరెక్టర్ వడ్లూరి భూమయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు అమరగొండ రాజేశం, గ్రామ ఉపసర్పంచ్ మొగిలి సమ్మయ్య, మాజీ డైరెక్టర్ అశోద రాజయ్య, టిఆర్ఎస్ నాయకులు చిలుక రాజు, బాసం కనుకయ్య, కాటం రాములు, బందారపు అజయ్, సదాశివరెడ్డి, వార్డుమెంబర్ కడారి అశోక్, కాయిత సాయిక్రిష్ణలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రమాదవశాత్తు కారు క్రింద పడి ఒకరు మృతి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల కేంద్రం నుండి పాత వెదురుగట్టకు వెళ్లే రోడ్డులో ప్రమాదవశాత్తు ఒకరు మృతి చెందారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన అనుమండ్ల రాజశేఖర్ తన కారులో పాత వెదురుగట్ట రోడ్డులో ఉన్న ఫౌల్ట్రి ఫాంలో గోనే సంచులు తెచ్చుకోవడానికి వెళ్లాడు. ఫౌల్ట్రి ఫాం ముందు ఉన్న ప్రధాన గేటు మూసి ఉండడంతో తన వాహానాన్ని హండ్ బ్రెక్ వేయకుండా ప్రక్కన ఆపడంతో రోడ్డు క్రింది వైపు దూసుకెళ్లింది. ఈ సమయంలో కారును ఆపుదామని ముందువైపుగా వెళ్లిన అనుమండ్ల రాజశేఖర్‌పై కారు దూసుకెళ్లింది. దీనితో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నేరాలు-దారుణాలు



## పురాతన తరగతి గదుల సామాగ్రి వేలం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని అయిలాపూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలోని పురాతన తరగతి గదులను కూల్చివేయడం జరిగిందని సర్పంచ్ పిడుగు రాధసంధయ్య,ఎస్.ఎం.సీ చైర్మెన్ సురేష్‌లు తెలిపారు. కాగ వీటికి సంబందించిన పాత తలుపులు కిటికిలు కర్ర ఇతర సామాగ్రిని శుక్రవారం రోజన ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేలం వేయబడుతుందని అసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనగలరని కోరుచున్నారు.

## మండల అంగన్‌వాడిలకు శిక్షణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మోహన్‌రావుపేట శ్రీరామ ఫంక్షన్‌హాల్ మండల అంగన్‌వాడి టీచరులతో ఎన్‌హెచ్ఎస్ మొబైల్ అఫ్, ఎస్ఎస్ఎఫ్‌పి కార్యక్రమంపై సూపర్ వైజర్ హేమలత శిక్షణ నిర్వహించారు.సమావేశంలో మాట్లాడుతూ ఖచ్చితమైన బరువులు,ఎత్తులు తీస్తూ బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఫీడింగ్ ఇవ్వాలని,రికార్డు మెంట్‌నెన్స్ చేయాలని,చేసి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలన

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆద్వర్యంలో మండల పరిదిలోని కొనుగోలు కేంద్రాలైన భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాలలో నిర్వహిస్తున్న వడ్లకొనుగోలు కేంద్రాలను చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్ ఇంచార్జీ శ్రీనివాస్‌ను కొనుగోలు వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకుని కేంద్రం వద్దకుతీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని సూచించారు ఆయనవెంట డైరెక్టర్ నాంపెల్లి మల్లయ్య, సిఇఒకల్లెం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గోన్నారు

## యూనిసెఫ్‌టీం కురిక్యాల ఉప ఆరోగ్యకేంద్రం పందర్శన

ప్రభాతవార్త,గంగాధర...



గంగాధర మండలం కురిక్యాల ఉప ఆరోగ్యకేంద్రాన్ని యూనిసెఫ్ బృదం గురువారం సందర్శించారు. సానిటేషన్, బ్లోవేస్టేజ్ ఏవిధంగా డిస్పాచ్ చేస్తున్నారు ని అడిగి తెలుసుకున్నారు.కౌమార దశలోని బాలికలకు ఎంహెచ్ గురించి అడిగి తెలుసున్నారు.గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సదూపాయం శానిటేషన్ పై తనిఖీ చేసి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈబృ:దంలో సభ్యులు నర్సింహారెడ్డ,కోఆర్డినేటర్,వెంకటేష్ ఉన్నారు. ఈకార్యక్రమంలో కురిక్యాల సర్పంచ్ మేచినేని నవీన్‌రావు, గంగాధర పిహెచ్‌సి వైద్యాధికారిణి సిందూజ,అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి

**- మధ్యాహ్నభోజనంలో నాణ్యత పాటించాలి**

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని గాజులపలి ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి వారికి పాఠశాలలో వసతుల గురించి అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం గురించి అడుగగా భోజనంలో నాణ్యత ఉండటం లేదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలుపటంతో వెంటనే ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఎంఇవోకు ఫోన్‌లో మాట్లాడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు వచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిదంగా ఇదే ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అంగన్‌వాడీ పాఠశాల లోని విద్యార్థులకు, గర్భిణీలకు నాణ్యమైన విద్యను పౌష్టికాహారాన్ని అందించే విధంగా చూడాలన్నారు. అంగన్‌వాడీ పాఠశాల శిథిలావస్థకు చేరు కుందని అంగన్ వాడీ టీచర్ సునిత ఎమ్మెల్యే దృష్టికి తీసుక రావటంతో వెంటనే అంగన్‌వాడీ పాఠశాల మరమ్మత్తులకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల్లో మౌళిక వసతులపైన ప్రభుత్వమునకు నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, నాయకులు వేల్పుల పోచంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా నిలుస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ**

మంథని - ప్రభాతవార్త



రాష్ట్రంలోని రైతులకు అన్ని విధాలుగా అండగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయటానికి సిద్దంగా ఉందని కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. గురువారం సొసైటీ పరిధిలోని మంథని మున్సిపల్‌లోని శ్రీరాంనగర్, పవర్‌హౌజ్‌కాలని, అంగులూరు, బోయినిపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. స్తానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో లారీల సమస్యలు లేకుండా మిల్లర్లతో సమస్యలు లేకుండా జడ్పీచైర్మన్ పుట్ట మధు సహాకారంతో చూస్తామన్నారు. బోయినిపేట వద్ద ఉన్న బ్రిడ్జి శిథిలావస్థలో ఉండటంతో కొనుగోళ్లవిషయంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే జడ్పీ చైర్మన్ చోరవతో రూ.42లక్షలతో బ్రిడ్జినిర్మాణం చేపట్టి రైతుల సమస్యను పరిష్కరించటం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోళ్లపైన ను కేంద్రం కొనుగోలు చేయకపోవటంతో రైతులను ఇబ్బందులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు బత్తుల సత్యనారాయణ, సంఘం సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్, తో పాటు సింగిల్‌విండో డైరక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార వృత్తికి రక్షణ కల్పించాలి

**17వ రోజు రిలే నిరాహార దీక్ష**

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రభుత్వం, అధికారులు స్పందించిన స్వర్ణకార వృత్తికి రక్షణ కల్పించాలని స్వర్ణకార సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్ అన్నారు. కార్పోరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా స వర్ణకార, వ్యాపార, కార్మిక యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 17వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని కార్పోరేట్ స్థాయి జ్యువెల్లరి షాపు ఏర్పాటు చేయడంతో స్థానిక స్వర్ణకార వ్యాపారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జారపు చందు, బెజ్జారపు శ్రీనివాస్, తొగిటి రమేష్, కరుణాకర్, రాజు, లక్ష్మణ్, మారుతిలతో పాటూ స్వర్ణకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలతో అజ్ఞానులు కావద్దు

మేడిపల్లి, ప్రభాతవార్త



మూఢ నమ్మకాలతో అజ్ఞానులు కావద్దని విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని భారత నాస్తికి సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్భా బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ నిషాత్ షాహెదా అధ్యక్షతన విద్య అవశ్యకత–మూడ నమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పురుషులు సమానమని ఆలోచనలతో ముందుకు సాగుతూ మూడ నమ్మకాలు వీడనాడుతూ ఉన్నత చదువులతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు దేశాలకి మంచి పేరు తీసుకురావాలని, అన్ని రంగాల్లో ఎదుగుతూ ఆత్మగౌరవంతో జీవించాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మంత్రాలు, మహిమలు, దయ్యాలు, భూతాల పేరుతో భూత వైద్యులు దొంగస్వాములు అమాయకులైన ప్రజలను ఆర్థికంగా సామాజికంగా దోపిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదరన్శి మంద దిలీప్, ఉపాధ్యాయులు రోజా, వాణిశ్రీ, కవిత, గంగాజల, సరిత, శృతి, రజిని, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణం లోని శ్రీఅరుణ దోయ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఓరి యంటేషన్ ప్రోగ్రాంను కరీంనగర్ రీజినల్ మేనేజర్ గంగాప్రసాద్ ఆధ్వ ర్యంలో గురువారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ టాస్క్ వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ట్రాస్కిలో రిజిస్టర్ అయితే జరిగే లాభాలను వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రీజినల్ రిలేషన్షిప్ మేనేజర్, ప్రిన్సిపాల నవీన్‌కుమార్, లక్ష్మీభవాని, కొత్త రాజు, టాస్క్ ఇంచార్జ్ పడాల గంగాప్రసాద్, మనోజ్, ప్రవీణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు పాత్రికేయులు

**: మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు**

రాయికల్, ప్రభాతవార్త



ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు పాత్రికేయులు ఉంటారని మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు అన్నారు. గురువారం నవంబర్ 17, జాతీయ జర్నలిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని విఎస్.గార్డెన్‌లో రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను ప్రభుత్వం, ప్రజల దృష్టికి చేరవేసేందుకు రేయింబవళ్లు పాత్రికేయులు కష్టపడుతున్నారన్నారు. పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీ మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, అధ్యక్షులు ఎద్దండి దివాకర్, కోశాధికారి నరేష్, నాయకులు శేఖర్, ఆనందం, రాంరెడ్డి, స్వామి, ప్రసాద్, గంగాధర్, కళ్యాణ్, లక్ష్మీనారాయణ, ఆదిరెడ్డి, నవీన్, జగన్, నర్సయ్య, రాంప్రసాద్, ప్రవీణ్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి అధికారి సివిల్ రాధాకిషన్ రావు పాప శ్రీ నిత్య జన్మ దినం సందర్భంగా ఆర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రామ గుండంలోని తబితా ఆశ్రమంలో వేడుకలను నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా ఆర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు బీమానాతి విజయ చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆశ్రమంలోని చిన్నారులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సివిల్ సూపర్ వైజర్ ప్రసాద్, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులున్నారు.

## హమాలి కార్మికుల పొట్టకొట్టే విధానాలను మానుకోవాలి

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :




వడ్ల కొనుగోలు కేంద్రలలోని హమాలి కార్మికుల పొట్టకొట్టే విధానాలను మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎల్లరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రలలో రైతులకు, హమాలి కార్మికుల మధ్య వస్తున్న వివాదాలు, గోడవలను అసర చేసుకోని స్థానిక ప్రజాప్రతి నిధులు బీహార్ రాష్ట్రంల నుండి కార్మికులకు తీసుకవచ్చి తక్కువ రేటుతో పని చేయించుకోని కమిషన్లు తీసుకుంటూన్నారని అన్నారు. కార్మికు ఉపాధిపైన దెబ్బకోడుతున్నారని పేర్కొన్నారు. హమాలీ కార్మికులకు గిట్టు బాటు అయ్యే విధంగా చర్యలు తీసుకొకుండా హమాలీ కార్మికులను ఇతర రాష్ట్రల నుండి తీసుకరావం సరికాదని అన్నారు. కార్మికుల సమస్యలపైన పలుమార్లు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సమస్యలు పరిష్కరం కాలేదని అన్నారు. హమాలి కార్మికుల కూలి రేట్లు నిర్ణయించి స్థానిక కార్మికుల ఉపాధి అవకాశాలు దూరం కాకుండా చర్యలు తీసుకోకపోతే సిఐటియు అధ్వర్యంలో జిల్లాలలోని హమాలి కార్మికుల అందరితో పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సామనపల్లి రాములు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, బిక్షపతి, పొచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# ఘనంగా చైల్డ్ లైన్ 1098 సే దోస్తీ వేడుకలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ జాబితాపూర్ గ్రామంలో చైల్డ్‌లైన్ 1098 సే దోస్తీ వారోత్సవాలను పురస్కరించుకొని బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ కదారి శ్రావణ్ మాట్లాడుతూ చైల్డ్‌లైన్ 1098ను 18 సంవత్సరాలలోపు బాలబాలికల గురించి పని చేస్తుందని బాల్యవివాహాలు, బాలకార్మికులు, అనాథ పిల్లలు, లైంగిక వేదింపులకు గురైన పిల్లలు, 18 సంవత్సరాలలోపు బాలబాలికలకు సంబందించిన సమస్యలు అయిన బాల కార్మికులు, అనాథ పిల్లలు, లైంగిక వేదింపులకు గురైన



పిల్లలు, బిక్షాటన చేయు పిల్లలు ఎక్కడ కనిపించిన చైల్డ్‌లైన్ జాతీయ స్థాయిలో పనిచేయు ఉచిత ఫోన్ నెంబర్ 1098 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మమత మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు ఎలాంటి సమ స్యలు ఉన్న చైల్డ్ హెల్ప్ లైన్ టోల్‌ఫ్రీ నెంబర్ 1098 కు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా చైల్డ్‌లైన్ 1098 సే దోస్తీ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ కార్య క్రమంలో చైల్డ్‌లైన్ 1098 టీం సభ్యులు శ్రీకాంత్ అంగన్వాడీ టీచర్స్ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శుభ కళ్యాణ పరంపరకై సుదర్శన యాగం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ఏకదశాహ్నిక ఏక కుండాత్మక శ్రీ లక్ష్మి నారాయణ సుదర్శన యాగం 8వ రోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా కార్తీక మాసం పురస్కరించుకొని సకల ప్రాణి రక్షణకై శుభ కళ్యాణ పరంపరకై సకల జనులు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాభివృద్ధి చెందాలని కోరికతో శ్రీలక్ష్మి నారాయణ సుదర్శన యాగం నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలిపారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణలతో దేవాలయంలో నిర్వహించారు. యాగం తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజశారు. ఈ కార్యక్రమంలో నంబి పార్థసారథి, నంబి రాంగోపాల చార్యులు, నంబి మధుసూదన చార్యులు, నంబి నృసింహచార్యులు, నంబి విష్ణు స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ హాజరు సాఫ్ట్వేర్ లోపాలను సరి చేయాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



ఉపాధ్యాయుల బయోమెట్రిక్ హాజరు మిషన్ సాఫ్ట్వేర్‌లో పలు లోపాలను సరిచేయాలని ఎస్‌టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్ కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ ఏడి. శివకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. ఒకే ఆవరణలో నిర్వహిస్తున్న ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రారంభ సమయం 9 గంటల 30 నిమిషాలకు కాగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ప్రారంభ సమయం తొమ్మిది గంటలు గానే సాఫ్ట్వేర్ గుర్తించడంతో ఉన్నత పాఠశాల కాంపౌండ్‌లో పనిచేస్తున్న ప్రాథమిక ఉపాధ్యాయుల హాజరు లేట్ మార్కుగా చూపిస్తుండడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. బయోమెట్రిక్ హాజరు ప్రామాణికంగా తీసుకొని సాంకేతిక లోపాల సమస్యలు పరిగణనలోకి తీసుకోకుండా ఇటీవల జిల్లా విద్యాశాఖ మెమోలు ఇష్యూ చేయడంతో ప్రాథమిక ఉపాధ్యాయులు భయాందోళనకు గురి అవుతుందన్నారు. వారి వెంట సారంగాపూర్ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఉన్నారు.

## వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**మంథని - ప్రభాతవార్త**



మంథని పట్టణం లోని 11,12వ వార్డు లను మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ గురు వారం సంద ర్శించారు. ఈ సందర్భంగా వార్డు వరిధిలో జరుగుతున్న పారిశుద్య పనులను ఆమె పరిశీలించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు పారిశుద్య సిబ్బందికి సహాకరించాలని చెత్తాచెదారాన్ని చెత్త బండ్లలోనే వేయాలని రోడ్డుపై వేయవద్దని ఆమె కోరారు. ఆమె వెంట కౌన్సిలర్లు వికె రవి, కొట్టె పద్మ, సముద్రాల శ్రీనివాస్, గట్టు రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## 20న పంచాయితీ కార్మికుల రాష్ట్ర మహాసభలు

### ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ముక్రం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**





తెలంగాణ గ్రామ పంచాయితి ఉద్యోగ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 20న కొత్తగూడెం శేషగిరి రావు భవన్ (సిపిఐ) జరుగనున్నాయని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ముక్రం తెలిపారు. గురువారం ఏఐటియుసి జగిత్యాల జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముక్రం మాట్లాడుతూ కాంట్రాక్టు లేబర్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సమానపనికి సమాన వేతనం, కనీస వేతనం 24 వేలు, పండుగ, జాతీయ ఆర్జిత సెలవులు అమలు చేయాలనే డిమాండ్లతో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని ప్రముఖులు రానున్న ఈ మహాసభలను ఉద్యోగ, కార్మిక లోకం భారీ సంఖ్యలో హాజరుకావాలని, విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ముక్రం కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉస్మాన్, శ్రీను, అల్తాఫ్, దర్శన్న, సురేష్, కిరణ్‌తోపాటు పలువురు ఉన్నారు.

## కారుణ్య నియామక ఉత్తర్వుల అందజేత

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 2 పరిధిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్, ఎన్‌సిడబ్ల్యూఎ కింద 6 గురు మాజీ ఉద్యోగుల పిల్లలకు యాజమాన్యం ద్వారా వచ్చిన కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిఎం ఎ. మనోహర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కంపెనీల్లోనే ఉద్యోగాల కోసం విపరీతంగా పోటీ ఉన్న ప్రస్తుత తరుణంలో సింగరేణిలో ఉద్యోగం ఓ వరం లాంటిదని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంస్థ పురోభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి వంశీధర్ తదితరులున్నారు.

## భాదిత కుటుంబాలను పరామార్శించిన ఎమ్మెల్యే

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



మండలంలోని గాజులపల్లి, దంతలపల్లి గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారికుటుంబాలను అదేవిధంగా ఆనారోగ్యంతో భాదపడుతున్న పలువురిని గురువారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామార్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెపుతూ కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్‌అద్యక్షుడు సెగ్గెం రాజేష్, నాయకులు వేల్పుల పోచంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేద లబ్దిదారులకు దళిత బంధు వర్తింపజేయాలని వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకాన్ని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు వర్తింప జేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్‌కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ గురువారం వినతి పత్రాన్ని సమ ర్పించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అర్హులైన నిరుదపేలకు కాకుండా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకు దళారుల్లాగా అంగట్లో సరుకులాగా ఈ పథకాన్ని అమ్ముకుంటున్నారని విమర్శించారు. దరఖాస్తుల ద్వారా దళిత బంధు అర్హులకు ఇవ్వకుండా అధికార పార్టీ నేతలకు ఇస్తే మరల కోర్టులో రీపిటిషన్ వేస్తామని హెచ్చరించారు. వినతి అందించిన వారిలో నాయకులు రేణికుంట్ల నరేంద్ర, ఈర్ల రామచంద్రయ్య, కల్లెపల్లి రాజేందర్, వై. శ్యాం రాజ్, శ్రీనివాస్, రాజు తదితరులున్నారు.

## మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే

**మంథని - ప్రభాతవార్త**

ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో మంథని మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన చాట్లపల్లి నవ్య 1290ర్యాంకు సాధించి రామగుండం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించటం పట్ల మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు విద్యార్థిని అభినందించారు. గురువారం పుట్టపాక గ్రామంలో నవ్య ఇంటికి వెళ్లిన ఎమ్మెమ్మెల్యే మెడిసిన్‌లో సీటు సాధించటం పట్ల శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదకుటుంబంలో పుట్టి మెడిసిన్‌లో సీటు సాధించటం గొప్పవిషయమని పేదింటినుండి గొప్పడాక్టర్‌గా పేరుగాంచి పేద ప్రజలకు సేవచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సెగెం రాజేశ్, కాంగ్రెస్ నాయకులు అయిలి శ్రీనివాస్, వేల్పుల పోచం, రావికంటి సతీష్, బండారి ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



చాట్లపల్లి నవ్యను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి బిడ్డ డాక్టర్ కావటం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థులు డాక్టర్‌కావాలని కలలు కనటంతో పాటు వాటిని సాకారం చేసుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి నగదు పారితోషికాన్ని సొసైటీ పక్షాన అందించారు. ఈ కార ్యక్రమంలో వైస్ చైర్మన్ బ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సిఇవో మామిడాల ఆశోక్‌కుమార్‌తో పాటు

మెటుపల్లి వార్త

# బాలల హక్కులను కాపాడటం మనందరి బాధ్యత



రామగిరి, నవంబర్17, ప్రభాతవార్త

బాలల హక్కులను కాపాడటంతో పాటు, బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యతని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని సర్పంచ్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా చైల్డ్‌లైన్ సే దోస్తి కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ పిల్లలతో సేహ్నపూర్వకంగా ఉంటూ వారిని నిత్యం పర్యవేక్షణతో, పిల్లలకు మంచి చెడులను వివరిస్తూ పెంచాలన్నారు. అదే విధంగా బాల్య వివాహలను అరికట్టడం మనందరి బాధ్యతగా నడుచుకోవాలన్నారు. అదే విధంగా ఎక్కడైనా బాలల హక్కులను అరించినట్లు తెలిస్తే 1098కి పోన్ చేస్తే వేంటనే అధికారులు బాలలను బాలల హక్కులను సంరక్షిస్తారన్నారు. అదే విధంగా బాలల హక్కులకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. బీపి,షుగర్ కిట్ల పంపిణీ రత్నాపూర్ గ్రామంలో 60 మంది బీపి, షుగర్ వారు ఉండగా వారికి ప్రభుత్వం నుంచి వచ్చిన బీపి, షుగర్ కిట్లను గ్రామా పంచా యితీ కార్యలయం ఆవర ణలో సర్పంచ్, ఎంపి టీసీతో పాటు ఉప సర్పంచ్, పలువురు నాయ కులుతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, పలువురు నాయకులున్నారు.

## తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలి

### -ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ రాజ్‌కుమార్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :




తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని మెట్‌పల్లి ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ రాజ్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని పలు వార్డులలో ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజు వార్డులలో స్వీపింగ్ చేసుకుంటూ మురికి కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఆటో లేబర్లు తడిచెత్త,పొడి చెత్తను వేర్వేరుగా ప్రజల నుండి సేకరించాలని తెలిపారు. ప్రజలు మురికి కాలువల్లో, రోడ్లపై చెత్తను వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంగడి పురుషోత్తం, ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ అక్షయ్, ముజిబ్, ధర్మేంధర్, నిజాం, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయంతం చేయాలి

### -జిల్లా సెక్టోరియా ఆధికారి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా సెక్టోరియాల్ అధికారి రాజేష్ తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఉపాధ్యాయుల శిక్షణ సమావేశంను జిల్లా సెక్టోరియా ఆధికారి కె.రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అమల వుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులు అందరూ కలిసి అభ్యసన సామర్థ్యలు సాదించేందుకే తొలిమెటు ్ట కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ ఆధికారి గడ్డం శ్రీనివాసరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్, సెక్రటరి సుభాష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా విధ్యాధికారి జగన్ మోహన్‌రెడ్డి

పెగడపల్లి - ప్రభాతవార్త :



తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపా ధ్యాయులు విజయ వంతం చేయాలని జగిత్యాల జిల్లా విధ్యాధికారి జగన్ మోహన్ రెడ్డి కోరారు. మండలం లోని పెగడపల్లి, బతికపల్లి పాఠశాలల సము దాయ సమావేశాలలో గురు వారం విద్యాధికారి హజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం ఆమలు చేసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విధ్యాధికారి శ్రీనివాస్, నోడల్ అధికారి సంపత్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లింగాల లచ్చయ్య, రవీంధర్, ఆర్‌పిలు వంశీకృష్ణ, సత్యం, సిఆర్‌పీలు రాజవల్లు, మల్లేశం, సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అజాద్ కి ఆమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి ఎల్ఐసి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన 6,7,8,9,10 తరగతుల విద్యార్థులకు ప్రశంసా పత్రాలను బ్రాంచ్ బిఎం సిహెచ్ శ్రీధర్, ఎబిఎం బాలనర స్ యలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ బిఎం, ఎబిఎంలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎఐసి ఆధికా రులు పాల్గొన్నారు.

## ఈనెల 19న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

శ్రీశ్రీరాధ గోవార్ధనచారి మందిరం అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం సమక్షంలో ఇస్కాన్ టెంపుల్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 19న సాయంత్రం 7గం.లకు కార్తీక దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దీపోత్సవ కార్యక్రమంలో దివ్య ప్రవచనం, సంకీర్తనలు, దీపారాధన, భోజన ప్రసాదం, అల్పహార ప్రసాద వితరణ జరగనున్నట్లు తెలిపారు. భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## బైండోవర్ నింబంధనలను ఉల్లఘించిన వ్యక్తికి జరిమానా

రామగిరి, నవంబర్17, ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట్ గ్రామంకు చెందిన సయ్యద్ అనే వ్యక్తి బైండోవర్ నింబంధనలను ఉల్లఘించారని దీంతో అతనికి రూ.లక్ష జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ గురువయ్య గురువారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలం లోని బేగంపేట్ గ్రామంకు చెందిన సయ్యద్ అనే వ్యక్తి గత జూన్ నెలలో చట్ట నిషేధితమైన (నాటుసారా తయారు చేసే) పదార్థాలు పటికను (బెల్లం) అమ్ముతూ పట్టుబడం జరిగిందని దీంతో రామగిరి తాహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. మళ్ళీ ఇదే వ్యక్తి గత నెలలో చట్టనిషేధితమైన (నాటుసారా తయారు చేసే) పదార్థాలు పటికను (బెల్లం) అమ్ముతూ పట్టుబడంతో రామగిరి తాహసీల్దార్ చల్లా రాంమోహన్ ముందు బైండోవర్ చేయగా బైండోవర్ నింబంధనలు ఉల్లఘించినందుకు రూ.లక్ష జరిమానాను లేదా సంవత్సర కాలం పాటు జైలుశిక్షను విధించినట్లు ఎక్సైజ్ సీఐ గురువయ్య తెలిపారు. అదే విధంగా చట్టనిషేధితమైన (నాటుసారా తయారు చేసే) పదార్థాలు పటిక (బెల్లం) ఎవరైనా అమ్మినచో కఠిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చారించారు.

## పాఠశలను పరిశీలించిన అధికారులు

కొడిమ్యాల ప్రభాతవార్త:



స్కూల్ కంప్లెక్స్ జడ్పిహెచ్ఎస్ పూడూరులో జరిగిన కంప్లెక్స్ స్థాయి సమావేశానికి జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీ ఎం.డి. అజీమ్ గురువారం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కనీస అభ్యసన స్థాయి సామర్థ్యాలను అందుకొనడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో చేయాల్సిన ప్రతి విషయాన్ని విద్యార్థికి బోధించినట్లయితే విద్యార్థి ప్రగతి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాదిరి బోధనను తెలుగును ఎం. ప్రవీణ్ సార్, గణితమును, జె. వెంకటేశ్వర్, ఆంగ్లమును స్వప్న బోధించారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్ కె. వంకటేశ్వర్ రావు కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్కాల శ్రీనివాస్, నాంపెల్లి మల్లేశం, సాయిని ఐలయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సిఆర్పీలు తులసి, తిరుపతి గార్లు పాల్గొన్నారు.

## రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఫాతిమానగర్ అడోరేషన్ సోసైటి కరీంనగర్ అధ్వర్యంలో మండలంలోని సుద్దపల్లి గ్రామంలో గురువారం 50 మంది రైతులకు కూరగాయాల విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రీతీ మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ గూర్చి వివరించారు. సేంద్రీయ ఎరువుల ద్వారా కూరగాయాలు పండించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రసాయన ఎరువులు వాడటం వలన వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. సేంద్రీయ ఎరువుల ద్వారా పంటలు పండించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరేళ్ల నిహారిక గంగాధర్, ఎంపిటీసీ సభ్యులు సింగసాని విజయలక్ష్మీ స్వామి, ఫాతిమానగర్ అడోరేషన్ కరీంనగర్ డైరెక్టర్ ప్రీతి, ప్రతినిధులు దీప్తి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి,రమేష్, రూప, స్రవంతి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ పంచాయతీ పరిధి పిల్లిపల్లెకు చెందిన సాగర్ల క్రిష్ణస్వామి ఇటీవల మరణించగా మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బోనాల వెంకటస్వామి సుందరం ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల మల్లయ్య ఆదేశాలతో 25 కిలోల బియ్యాన్ని గురువారం అందజేశారు. ముందుగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిడుగు నర్సయ్య, నక్క శంకరి, రానవేని లక్ష్మణ్, మబ్బు శంకరి, పిట్టల తిరుపతి తదితరులున్నారు.

# ఢిల్లీ ధర్నాలో బిఎంఎస్ నాయకులు

రామగిరి, నవంబర్17, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం వ్యతిరేకిస్తూ ఢిల్లీ పార్లమెంట్ భవన్ ముందు చేపట్టిన ధర్నాలో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని (బిఎంఎస్) నాయకులు గురువారం పాల్గొన్నారు. వివరాల్లోకి వేళ్ళితే సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థల్లో విదేశీ పెట్టుబడులను ఉపసంహారణ చేయాలని డిమాండ్‌తో పాటు, అదే విధంగా 11వ, వేతన ఒప్పదంను తక్షణమే పూర్తి చేయాలని, ఇప్పట్టికే సంస్థలో కొనసాగుతున్న కాంట్రాక్టు కార్మికులకు 8గంటల పనివిధానం కల్పించి హైపవర్ వేతానాలు, తదితర కార్మిక హక్కులను వేంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా చాపకింద నీరులా సంస్థలో జరుగుతున్న కాంట్రాక్టీకరణను నిలిపి వేయాలని, బొగ్గు బ్లాకులను కాంట్రాక్టుకు అప్ప జేప్పడం విర మించుకోవాలని తదితర డిమాండ్లపై ఢిల్లీ పార్ల మెంట్ భవన్ ముందు సింగరేణి సంస్థలోని బిఎంఎస్ అధ్య క్షులు యాదగిరి సత్తయ్య ఆధ్వ ర్యంలో చేపట్టిన ధర్నాలో రామగిరి మండలం లోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, మామిడి స్వామి, సంపత్, జాని, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటపై తామర పురుగు నివారణకై చర్యలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



మిరప పంట క్షేత్ర సందర్శనలో భాగంగా మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత గురువారం ఇల్లందకుంటలో మిర్చి పంటపై తామర పురుగు నివారణకై తీసుకోవలసిన చర్యలను రైతులకు వివరించారు. ఇప్పటి వరకు ఇల్లంకుంట మండలంలో 425 ఎకరాలలో మిరప పంటను రైతులు సాగుచేస్తున్నారని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మిర్చి పంటపై తామర పురుగుల ఉధృతిని గమనించామని తెలిపారు. వీటి నివారణకు పసుపు, నీలి రంగుల అట్టలను ఒక పొడవాటి కర్రలకు కట్టి ఎకరానికి 10-20 కర్రలను అమర్చడం వలన పురుగులు పసుపు, నీలి రంగులకు ఆకర్షించబడి వాటిపై వాలి అట్టపై ఉన్న జిగురుకు అవి అంటు కుని చనిపోవడం వలన కొంత వరకు నివారించు కొవచ్చ న్నారు. వీటి ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1500 పిపిఎమ్‌ల వేపనూనెను (2ఎమ్ ఎల్ పర్ లీటర్) మరియు కార్బో ఫ్యూరాన్ 3% మోతాదు కల గుళికలను 33 కిలోలు హెక్టారుకు స్ప్రే చేయాలన్నారు. అలాగే పొగాకు లద్దె పురుగును కూడా గమ నించామని దీని నివారణకు 10 కిలోల తవుడు, 2 కిలోల బెల్లం మరియు 1.5 ఎమ్ఎల్ ఇమిడాక్లోపిడ్ ద్రావణంను కలిపి సాయంత్రం పూట చేనులో చల్లు కోవాలని లేదా లార్విన్ అనే మందును పిచికారి చేయాలని తెలిపారు.

# పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### - సింగిల్ విండో చైర్మన్ కౌరు సుగుణాకర్‌రెడ్డి

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో కష్టపడి విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తుమ్మనపల్లి సింగిల్‌విండో చైర్మన్ కౌరు సుగుణాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. గురువారం సింగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సుగుణాకర్‌రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఉచితంగా పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా సుగుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ... చదువులకు పేదరికంగా అడ్డుకాకూడదని చదివే పేదరికాన్ని రూపుమాపుతుందని అన్నారు. సమాజంలో భవిష్యత్‌ను మార్చేది చదివేనని, అందుకు విద్యార్థులు విద్యపై శ్రద్ధ చూపాలని అన్నారు. చదువు చాలా గొప్పదని, చదువుకు కులం, మతం, జాతి తేడాలు ఉండవన్నారు. విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దేశ్యంతో పరీక్ష ప్యాడ్లు అందించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయులు గుంటి ఎల్లయ్య, సత్యనారాయణరెడ్డి, కిషన్‌రావు, విజయలక్ష్మీ, శ్రీనివాస్, శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తెగిపడి మూగ జీవాలు బలి

కరీంనగర్ భగత్ నగర్, ప్రభాతవార్త :



విద్యుత్ తీగలు తెగిపడి రెండు మూగజీవాలు బలి అయ్యాయి. గురవారం కరీంనగర్ పట్టణ శివారులోని మార్కండేయనగర్ బైపాస్ దగ్గర ఉన్న రైతు మంద మల్లేశం వ్యవసాయ భూమిలో విద్యుత్ తీగలు తెగిపడి రెండు గేదేలు విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు భాదితుడు తెలిపారు. రెండు గేదేలు మరణించడంతో తనకు సుమారు రెండు లక్షల నష్ట వాటిల్లిందని తెలిపారు. విద్యుత్ అధికారులు నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలు

### - మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



మాజీ రాజ్యసభ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలను గురువారం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయ కులు, అభిమానులు హుజూ రాబాద్‌లో ఘనంగా నిర్వ హించారు. హుజూ రాబాద్ క్లబ్‌లో సభ్యులు జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. లక్ష్మీకాంతారావు అయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ అధ్వర్యంలో జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్ళపల్లి శ్రీనివాస్, పాల కిషన్, బర్మావత్ యాదగిరి, నాయకులు కళ్ళెపల్లి రోషేందర్, భూసారపు బాపురావు, కత్తెరమల్ల సదానందం, కొమురయ్య, మోరె మధు, యండి సలీం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో బాధిత కుటుంబాలకు బియ్యం అందజేసినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా తెలిపారు. ఇటీవల చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు చేయూతనందించేందుకు వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ ప్రతి కుటుంబానికి అర క్వింటాళ్ బియ్యం అందించడం జరిగిందన్నారు. వాటిని బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, బాలరాజు, గంగయ్య, సంజీవ్, శ్రీనివాస్, రెడ్డి, రమేష్, అంజయ్య, వెంకన్న, లింగయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

ప్రభాతవార్త,గంగాధర

నిత్యం వార్తాసేకరణలో ఉండి సమాజసేవలో నిమగ్నమైన జర్నలిస్టులను



జాతీయ జర్నలిస్టు దినోత్సవం పురస్కరించుకొని గంగాధర లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించారు. జర్నలిస్టులు సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. సన్మానించబడినజర్నలిస్టులలో చిందం రాజమౌళి, జారతి రాజిరెడ్డి, బేతి గంగాధర్, మంద వేణుగోపాల్, చిప్ప వీరనర్సయ్య, మల్లేశం, ఉన్నారు. ఈకార్య క్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాపురెడ్డి, సభ్యులు అనంతరెడ్డి, లక్ష్మణ్, విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యూకేషన్, ప్రభాతవార్త :



కరీంనగర్ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. హైదరాబాద్‌లోని మాస్టర్ కేశవ్ అకాడమీ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రౌండవ అంతర్జాతీయ చాంపియన్ షిప్ పోటీల్లో బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థిని కొర్రె శ్రీహిత అండర్ - 9 విభాగంగాలో (బంగారు, కాంస్య) పతకాలు, గూడెల్లి ఆన్వేష్ అండర్-10 విభాగంలో (బంగారు, వెండి) పతకాలు సాధించి విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునిత- మహేందర్‌రెడ్డి విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఇలాంటి పతకాలు మరెన్నో సాధించి వారు అనుకున్న లక్ష్యాలను చేరాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కరాటే మాస్టర్లు విద్యార్థులను అభినందించారు.

# అభివృద్ధికి సిఎం కేసీఆర్ ఎంతో కృషి

- తెలంగాణలో సాగు తాగునీటికి ఇబ్బంది లేదు - ప్రాజెక్టుల ఏర్పాటుతో భూగర్భ జలాల అభివృద్ధి
- రైతుల నూతన వంగడాలపై దృష్టి పెట్టాలి - జగిత్యాల జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ - కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నాడని జగిత్యాల జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు పేర్కొన్నారు.జగిత్యాల మండల పొలాస వ్యవసాయ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉత్తర తెలంగాణ మండలాల కిసాన్ మేళా-2022 కార్యక్రమంలో భాగంగా పాల్గొని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లని పరిశీలించి,శాస్త్రవేత్తలు వివిధ పంటలపై తెగుళ్ల నివారణ సంబంధించిన వివరాల కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం నూతన ప్రాజెక్టులు నిర్మించడంతో పాటు నూతన ప్రాజెక్టులు నిర్మించడంతోపాటు మిషన్ కాకతీయ చెరువుల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.దీంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు అభివృద్ధి చెందడంతో తాగు సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులు అధిక దిగుబడి సాధించడానికి నూతన వంగడాలు సాగు చేయాలని శాస్త్రవేత్తల సూచనలు మేరకు ఎరువులు మోతాదులో పంటలకు వేస్తూ అధిక దిగుబడి పొందాలని పేర్కొన్నారు.



సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి రైతుబంధు రైతుభీమా పథకాలు ప్రవేశపెట్టి రైతాంగ ఉనికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుండే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తర తెలంగాణలో అధిక పంట దిగుబడి సాధించిన జిల్లా కొక రైతుని సన్మానించి మెమోంటాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చీటి వెంకట్‌రావు,ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, హార్టీకల్చర్స్ అధికారి ప్రతాప్, పొలాస ఎడిఆర్ శ్రీనివాస్, పాక్స్ చైర్మన్‌లు,రైతుబంధు జిల్లా, మండల, గ్రామ కన్వీనర్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ జిల్లా పరిషత్ పాఠశాలను గురువారం జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, విలువైన సమాచారాలు అందించినారు.ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ప్రాముఖ్యమైన సూచనలు,పరీక్షలకు ఎలాంటి భయం లేకుండా చదవాలని సూచించారు.వెంట ఎంఈఓ జమునదేవి, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ గంగనర్సయ్య,చిల్వకోడూర్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు సులోచన,ఉపాద్యాయులు ఉన్నారు.

## టిఆర్ఎస్‌ను గెలిపించి ప్రజలు నరకం చూస్తున్నారు

మొదటి పేజీ తరువాయి...



వైఎస్సాఆర్ హాయాంలో పేదల కోసం 46 లక్షల పక్కా ఇండ్లు నిర్మించారని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేవని ఏ ఒక్కరి చనిపోలేదని, ప్రస్తుత తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. వైఎస్సార్ హాయంలో ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోలేదని, కెసిఆర్ హాయాంలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే కనబడే కెసిఆర్ మళ్ళీ ఎన్నికలు వస్తేనే కనిపిస్తాడు అని ఎద్దేవా చేశారు. కెజి టూ పిజి ఉచిత, దళితులకు మూడు ఎకరాల భూమి లాంటి హామీలను విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో మద్యం షాపులు ఎక్కువ అయ్యాయని అన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే ఒక్కరికే ఇస్తే ఎలా అని ఆమె ప్రశ్నించారు. రైతు బంధు 5 వేలు ఇచ్చి, 40 వేలు ఇచ్చే సబ్సిడి పథకాలు బంద్ పెట్టాడని, 5 వేలు ఇస్తే కోటీశ్వరులు అవుతారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కెసిఆర్‌కి పట్టదని, కౌలు రైతులను రైతులే కాదు అంటున్నారని చెప్పారు. ఎనిమిదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ఏ వర్గాన్ని కూడా ఉద్ధరించలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్షల కోట్లు తినేశారని తెలిపారు. రాష్ట్రాన్ని పట్టపగలు పంది కొక్కుళ్ళా తినేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కళ్ళు మూసుకున్నాయని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రశ్నించి ఉంటే కెసిఆర్ ఆగడాలు సాగేవి కాదని అన్నారు. ప్రజల పక్షాన నిలచేందుకే పార్టీ పెట్టామన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్సాఆర్‌టిపి అధికారంలోకి రావాలని అన్నారు.




## కంప్యూటర్లకు లక్ష విరాళం తానిపర్తి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

- పెద్దపల్లి డీఈవో మాధవి

**ఎలిగేడు,ప్రభాతవార్త :** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి తానిపర్తి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పెద్దపల్లి డీఈవో మాధవి అన్నారు. గురువారం మండలం సుల్తాన్‌పూర్ జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో కంప్యూటర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో మాధవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్లపై అవగాహన కల్పించేందుకు సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానపర్తి రవీందర్‌రావు కూతురు తానుపర్తి స్ఫూర్తి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం అభినంద నీయమన్నారు. ఎలిగేడు ఎంపీపీ స్రవంతి,సర్పంచికే వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం సూచనలు,సలహాలు ఇవ్వాలని కోరారు. పదవతరగతిలో మంచి మార్కులు సాధించి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు కలలను నిజం చేయాలనీ కోరారు. పాఠశాలలో దాతల ద్వారా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లక్ష







రూపాయలను విరాళం ఇచ్చిన తానుపర్తి స్ఫూర్తిని పలువురు అభినిందించారు. సుల్తాన్‌పూర్ పాఠశాల నుండి సిపకవతప్రా ఆటలో జాతీయ స్థాయికి ఎంపికైన పూజ అనే విద్యార్థిని పెద్దపల్లి డీఈవో మాధవి,ఎంపీపీ స్రవంతి,సర్పంచి కే. వెంటేశ్వరరావులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కవిత,ఉపసర్పంచ్ హరీష్,దాత రవీందర్‌రావు,ఎస్ఎంసి చైర్మన్ కనుకుంట్ల చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారమే యువకుడి ప్రాణం తీసింది

మొదటి పేజీ తరువాయి...

స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన మంద సంతోష్ (28), మోత్కుల గూడెం కు చెందిన జీడి శివ రామకృష్ణ బంధువులు. వీరు పెయింటింగ్ పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సంతోష్‌కు గతంలో పెళ్లి జరిగింది. కానీ అతని భార్య కాపురానికి రావడం లేదు. ఈ క్రమంలో అతను శివ రామకృష్ణ చెల్లెలితో ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. ప్రేమికులు ఇద్దరు కలిసి బయటికి వెళ్ళిపోయారు. తన చెల్లెలు అదృశ్యమైందని శివ రామకృష్ణ అక్టోబర్ 24న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు విచారణ జరుగుతున్న క్రమంలో సంతోష్ ఆమెతో జమ్మికుంటకు చేరుకున్నారు. వీరి ప్రేమ వ్యవహారంపై ఇరు కుటుంబాల మధ్యపంచాయితీ జరగడంతో సమస్య పరిష్కరమైంది. కానీ సంతోష్ ఆ తర్వాత కూడా తన చెల్లెలితో సఖ్యతగా ఉంటున్నాడని శివ కృష్ణ అనుమానించాడు.



ఈ నేపథ్యంలో అతను బుధవారం మరో ముగ్గిరితో కలిసి పెయింటింగ్ పనులు పూర్తి చేసుకుని రాత్రి గాంధీ చౌరస్తాలో గల సోహన్ వైన్స్ పర్మిట్ రూంలో నలుగురు మద్యం సేవిస్తుండగా శివ కృష్ణ ఆకస్మాత్తుగా కత్తితో అతని గొంతు కోశాడు. ఈ ఘటనతో పక్కనున్నన్నా వారు భయాందోళనతో ఉలిక్కిపడ్డారు. సంతోష్ హుటాహుటిన సమీపంలో గల పోలీస్ స్టేషన్‌కు పరుగులు పెట్టారు. అప్పటికే తీవ్ర రక్త స్రావం జరిగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. పోలీసులు తమ వాహనంలో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. శివ కృష్ణ పోలీసులకు లొంగిపోయాడు. మృతుని అన్న మంద సునీల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ కె. రామచందర్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రత్నాకర్ రావు సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రత్నాకర్‌రావు సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ పద్మనాయక వెలమ సంక్షేమ మంటపంలో గురువారం రోజున మాజీ మంత్రి,స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ రత్నాకర్ రావుతో చిన్న నాటి నుండి సన్నిహిత సంబంధం ఉన్నదని అన్నారు.రాజకీయ నాయకునిగా,వ్యక్తిగా చాలా గొప్ప వ్యక్తి అని అన్నారు.రత్నాకర్ రావు అడుగు జాడలలో పని చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు.నేడు వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయటం ద్వారా అభినందనీయం అని అన్నారు.యువత రత్నాకర్‌రావు యొక్క సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి రత్నాకర్‌రావు కుమారులు,నర్సింగారావు మాట్లాడుతూ రత్నాకర్ రావు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ధూపదీప నైవేద్యాల కార్యక్రమానికి రూపకల్పన చేశారు.రాష్ట్రంలో రాజేంద్రనగర్ తర్వాత కోరుట్లలో వెటర్నరీ కళాశాల ఏర్పాటు చేశారు.బడుగు బలహీన వర్గాల కొరకు సాగునీరు తాగునీరు కల్పనే వారి ఆశయం లక్ష్యం తపన అన్నారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు,జువ్వాడి చంద్రశేఖర్‌రావు,కేడీసీసీ జిల్లా మెంబర్ రామ్‌చెందర్ రావు,మాజీ అధ్యక్షులు రాజేశ్వరరావు,పురుషోత్తం రావు,వెలమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రావు,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు, ఉపాధ్యాక్షులు గంగారావు,జలజ,కోశాధికారి దివాకర్ రావు,సంయుక్త కార్యదర్శి మహేంధర్‌రావు, రవికుమార్, కార్యవర్గ సభ్యులుసురేంధర్‌రావు, మల్లారావు, విజయరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు,కిరణ్‌రావు, మహిళా కార్యవర్గ సభ్యులు మంగ మంజుల, శిరీష పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం కేసీఆర్

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడంతో గోదావరిలో మత్స్య సంపద ఎంతగానో పెరిగిందని, ఆ విధంగా ఉపాధితో మత్స్యకారుల జీవితాల్లో సిఎం కెసిఆర్ వెలుగులు నింపారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సమీకృత మత్స్య అభివృద్ధి పథకం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా వంద శాతం రాయితీతో చేప పిల్లల సరఫరా కార్యక్రమంలో భాగంగా గురువారం గోదావరి నదిలో 40లక్షల విలువ గల 10లక్షల రొయ్య పిల్లలు, 11లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే విడుదల చేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, డిఎఫ్ఓ భాస్కర్ నాయక్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**కళ్యాణ లక్ష్మీ చెక్కుల అందజేత...:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో 200 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను గోదావరిఖని దుర్గానగర్‌లోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఎమ్మెల్యే చందర్ సిఎం కెసిఆర్ చిత్ర పటంతో కలిపి గురువారం అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావు, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ...:** నవంబర్ 21న ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ఆర్‌కె గార్డెన్స్‌లో ఎమ్మెల్యే చందర్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, ముదిరాజ్ సంఘం నాయకులు సాగంటి శంకర్, దండు రవీందర్, కాశీని రాజయ్య, సాగర్ల నరేష్, రవీందర్, పిడుగు కుమార్ తదితరులున్నారు.

# బిసీల రిజర్వేషన్‌లు పెంచే వరకు పోరాటం

**- సిరిసిల్ల సెస్ ఎన్నికల కోసం సన్నద్ధం - బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**




**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో బిసీల రిజర్వేషన్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో బిఎస్పీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సెస్ ఎన్నికలకు సన్నద్ధం, అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో బిఎస్పీ అనుసరించాల్సిన విషయాలు, సంస్థను ఇంకా ఎలా అభివృద్ధి చేయాలి, రైతులకు, వినియోగదారులకు, పారిశ్రామికవేత్తలకు మెరుగైన సేవలందించవచ్చనే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో సుమారు మూడు వేల మంది ట్రాన్స్‌కో ఉద్యోగులను తొలగించే ప్రమాదం ఉందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. హస్టల్ లేకపోవడంతో ప్రదానంగా అమ్మాయిలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం హస్టల్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండు పడక గదులు రెండున్నర లక్షలు ఇస్తామని కేవలం 13 వేలు మాత్రమే ఇచ్చారని విమర్శించారు. ఇప్పటి వరకు నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు. రిజర్వేషన్‌లో పాలసీలో బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బిసీలకు 27 శాతం నుంచి 50 శాతం వరకు పెంచాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు కూడ జనాభ గణన చేయని బిజెపిని తెలంగాణలోని గ్రామాల్లో అడుగుపెట్టనీయవద్దని బిఎస్పీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు



**సిరిసిల్ల, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా నూతనంగా ఏర్పడడంతో సిరిసిల్ల పట్టణంలో ప్రజల రద్దీ ఎక్కువ అయింది. పట్టణంలో వాహనాలు ఎక్కువ కావడంతో కార్లు, బైకులు ఇష్టం వచ్చినట్లు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనాలు నడుపుతున్నారు. దాంతో ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లీడ్ స్పేస్ హైదరాబాద్ కంపెనీ వారితో ట్రాఫిక్ సిగ్నల్స్ సిస్టం ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. పట్టణంలో ప్రధాన కూడలి రద్దీ ప్రాంతం అయిన బస్టాండ్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు మరియు కలెక్టరేట్ రగుడు చౌరస్తా వద్ద ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్ సిస్టం ఏర్పాటుకు సుమారుగా రూ.20 లక్షల వరకు ఖర్చు అవుతుందని దానిని లీడ్ స్పేస్ కంపెనీ భరించి ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఏర్పాటు చేసినటువంటి హోర్డింగ్‌కు ఎలాంటి పన్నులు మున్సిపల్‌కు చెల్లించరు. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా హోర్డింగ్స్‌ను గాంధీచౌక్‌లో ఒకటి, అంబేద్కర్ వద్ద ఒకటి, అర్బన్ బ్యాంకు వద్ద ఒకటి ఏర్పాటు చేసే అవకాశం ఉంది. వీటివల్ల ఒక హోర్డింగ్‌కు రూ.1లక్ష 20 వేల రూపాయల చొప్పున సంవత్సరానికి మున్సిపల్‌కు సుమారు 5 లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలనుకునే ఉత్సాహకులు సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# ఓసిపి 3ని సందర్శించిన డిడిఎంఎస్ ఎలక్ట్రికల్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను డిడిఎంఎస్ ఎలక్ట్రికల్ ఎస్.ఆనందవేల్ గురువారం సందర్శించారు. ప్రాజెక్ట్‌లోని ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్, షావల్స్, డ్రిల్ మిషన్స్, డ్రాగ్‌లైన్ యంత్రాలను పరిశీలించి విద్యుత్ వినియోగంలో రక్షణ, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలుపై అధికారులతో చర్చించి వారికి తగు సూచనలు చేశారు.వారి వెంట ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఏరియా రక్షణాధికారి రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సర్వే అధికారి నర్సింగ రావు, గని మేనేజర్ డి.రమేష్, ఫిట్ ఇంజనీర్ పి.వెంకట రావు, సేఫ్టీ అధికారి పాపయ్య, పవర్ సిస్టం ఇన్‌ఛార్జి నర్సింహులు, ఇతర అధికారులున్నారు.

# సుందరీకరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ నంది కమాన్ వద్ద 87 లక్షలతో ఏర్పాటు చేసే సుందరీకరణ పనులను ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుందరీకరణ పనులు అద్భుతంగా ఉండాలని, వేములవాడ రాజన్న దర్శనానికి విచ్చేసే యాత్రికులకు వంద సంవత్సరాలు గుర్తుండే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కమాన్ వద్ద పనులు ఏర్పాటు చేస్తున్నందున యాత్రికులకు, కరీంనగర్-సిరిసిల్ల వెళ్లే ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. ఇప్పటికే 46 లక్షలతో సాయిరక్ష దాబా వద్ద చేపట్టిన సుందరీకరణ పనులు 50 శాతం పూర్తయ్యాయన్నారు. రూ.10 కోట్లతో వేములవాడ-కోరుట్ల, గుడి నుండి జగిత్యాల బస్టాండ్ వరకు రోడ్డు నిర్మాణాలకు టెండర్లు పిలిచారని వాటిని త్వరలో చేపడతామన్నారు. త్వరలో రూ.10 కోట్లతో సినారె భవనం, స్టేడియం నిర్మాణాలకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. బద్దిపోచమ్మ స్థల సేకరణ పూర్తి అయిందని అందులో ఉన్న కట్టడాల తొలగింపు ప్రక్రియ పూర్తయిందని త్వరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపిపి బూర వజ్రమ్మ, ఆర్‌అండ్‌బి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తేజస్ డిఫెన్స్ విద్యార్థులు ఇండియన్ నేవీ ఉద్యోగాలకు ఎంపిక




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** తేజస్ డిఫెన్స్ అకాడమీ నుండి 19 మంది విద్యార్థులు ఇండియన్ నేవీ అగ్నివీర్ ఎంఆర్ ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తేజస్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్ సతీష్‌రావు తెలిపారు. ఆక్టోబర్ 14న విశాఖపట్నంలో జరిగిన వ్రాత పరీక్ష, ఫిజికల్ టెస్ట్‌కు ఎంపికై నేడు విడుదల చేసిన తుది ఫలితాలలో జాతీయ స్థాయిలో మెరిట్ సాధించి ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. అకాడమీ స్థాపించిన 11 సంవత్సరాలలో ఆర్మీలో 735, నేవి 347, ఎయిర్ ఫోర్స్ 136, కోస్ట్ గార్డులో 44, ఎస్సెస్సీ జీడి 154లో మొత్తం 1416 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. వచ్చే యేడాది నుండి ఇంటర్మీడియట్ ప్రారంభించడం జరుగుతుందని, ఇంటర్‌తో పాటు ఎంసెట్, ఐఐటి, నీట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో తేజస్ డిఫెన్స్ ఉద్యోగాలతో ఎంసెట్, ఐఐటి, నీట్‌లో కూడా ర్యాంకుల సాధిస్తామని తెలిపారు. సూర్యాపేటలో జరిగిన అగ్నిపథ్ ఆర్మీ ర్యాలీలో ఎంపికైన విద్యార్థులకు రాత పరీక్షకు తేజస్ అకాడమీలో కోచింగ్ ఇస్తామని ఆయన తెలిపారు.

# తంగళపల్లిలో 69వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**తంగళపల్లి, (ప్రభాతవార్త) :**

69వ సహకార వారోత్సవాలలో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలో సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జిల్లా సహకారశాఖ, రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిల భారత సహకార వారోత్సవాల్లో సంఘ సభ్యులను ఉద్దేశించి రాష్ట్ర యూనియన్ లెక్చరర్ బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 906 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు సేవలందిస్తూ ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. సహకార సంఘాలు రైతులకు వెన్నుముకలాంటివని రైతులు దేశానికి వ్యవసాయ రంగంలో వెన్నుముకలాంటివారని అందుకే వీరిని ఆదుకోవడానికి సహకార సంఘాల ద్వారా వివిధ సేవలు అందుబాటులో ఉంచి సకాలంలో రుణాలు విత్తనాలు ఎరువులు మందులు అందిస్తూ రైతులు పండించిన పంటను కొనుగోలు చేయుటలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అలాగే ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్యాక్స్ పరిధిలోని రైతులు వ్యయ ప్రయాసాలకు లోను కాకుండా మద్దతు ధరకు రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి సంఘాన్ని సభ్యులను బలపరుచుటకు కృషిచేస్తున్నా మన్నారు. అలాగే రైతులు అవసరాలకు కావల్సిన రుణాలు సకాలంలో మంజూరు చేస్తూ ముందంజలో ఉన్నామని తెలిపారు. సకాలంలో బ్యాంకులో ఉన్న అప్పులు వడ్డీతో సహా చెల్లించడం ద్వారా అపరాధ వడ్డీ నుండి తప్పించుకొని రైతులు అభివృద్ది చెందాలన్నారు. అనంతరం ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సహకార వారోత్సవాలను ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నాడు ఏడు రంగుల సహకార జెండాను ఎగురవేసి వారోత్సవాలను దేశం మొత్తం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ఆవశ్యకతను వాటి ద్వారా సభ్యులకు కలిగే ప్రయోజనాలను చర్చించుకుని ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సహకారశాఖ సీనియర్ అధికారి కె.రవికుమార్, డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, తంగళపల్లి రైతు సమన్వయ సమితి కన్వీనర్ దోర్నాల జయరాంరెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్‌రెడ్డి, సీఈవో బుర్ర నరేష్ కుమార్, సంఘం సభ్యులు రైతులు ప్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రమేష్‌బాబు

**వేములవాడ, (ప్రభాతవార్త) :**

వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నలుగురి లబ్ధిదారులకు మంజూరైన 5.25 లక్షల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే రమేష్‌బాబు గురువారం అందజేశారు. మండలంలోని ఆయ్యోరుపల్లి గ్రామానికి చెందిన వి.తిరుపతి కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా రూ.1 లక్ష 25 వేలు, నరాల వ్యాధితో బాధపడుతున్న చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన జి.సంజీవ్‌కు 2 లక్షలు, థైరాయిడ్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మెన గ్రామానికి చెందిన టి.రాజేందర్‌కు 1 లక్ష, ప్రమాదంలో గాయపడిన చంద్రగిరి గ్రామానికి చెందిన పి.శ్రీనివాస్‌కు 1 లక్ష మొత్తం 5 లక్షల 25 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో రూ.5.50 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని రెండు రోజుల క్రితమే 8 మెడికల్ కాలేజీలు ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిటిఎఫ్ నిరసన

**వేములవాడ, (ప్రభాతవార్త) :**

ఆగస్టు 15వ తేదీ నుంచి అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమం ఎఫ్ఎల్ఎన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిటిఎఫ్ వేములవాడ మండలశాఖ అధ్యక్షుడు నిజానపు పర్శరాములు అన్నారు. ఈ మేరకు స్కూల్ కాంప్లెక్స్‌లలో డిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించకుండా ఒకరిద్దరు ఉన్న పాఠశాలలో పీరియడ్ ప్లాన్స్, లెస్సన్ ప్లాన్స్ రాస్తూ బోధన చేయడం సాధ్యమేనా అన్నారు. ఉపాధ్యాయులనే స్వంత ఖర్చులతో బోధనోపకరణాలను కొనుగోలు చేసి టిఎల్ఎం తయారు చేయమనడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో బోధనోపకరణాలను టిఎల్ఎం గ్రాంట్ ప్రభుత్వం ఇచ్చేదని ఇప్పుడు ఎలాంటి గ్రాంట్ ఇవ్వకుండా ఉపాధ్యాయులను ఇబ్బందిపెట్టడం సరికాదన్నారు. తరగతి గది బోధనా సమయంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు, నోడల్ ఆఫీసర్స్‌ను నియమించి ఇంకా పై అధికారులు పరిశీలన చేయడం ద్వారా ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులతో బాలమిత్రలను ప్రాథమిక పాఠశాలలకు పంపడం సరికాదన్నారు. తొలిమెట్టు కార్యక్రమం అసంబద్ధంగా ఉందని డిఎస్ఇ ప్రాతినిథ్యం వహించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రమీల, నోడల్ అధికారి మధూకర్, సెక్టోరియల్ అధికారి శైలజకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మెడిచెలిమెల దశరథం, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ రామస్వామి, మహేష్ తదితరులు



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**చందుర్తి, (ప్రభాతవార్త) :**

కస్తూర్బా పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ చందుర్తి మండలశాఖ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ అన్నారు. గురువారం చందుర్తి కస్తూర్బా పాఠశాల ముందు టిపిటిఎఫ్ చందుర్తి మండలశాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి రెగ్యూలర్ సిబ్బందిగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఉపాధ్యాయులకు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, గురుకుల ఉపాధ్యాయులతో సమానంగా జీత భత్యాలు చెల్లించాలన్నారు. 27 సాధారణ సెలవులు, పిల్లల సంరక్షణ సెలవులు, హిస్టరెక్టమీ సెలవులు కల్పించాలని కోరారు. సర్వీస్, సెలవు నిబంధనలు రూపొందించి అమలు చేయాలన్నారు. రాత్రి విధుల నుండి తొలగించి, కేర్ టేకర్లను నియమించాలన్నారు. ఆరోగ్యకార్డులను ఇవ్వాలని, సీనియారిటీని నిర్ధారించి, సేవలను క్రమబద్దీకరించాలని, బదిలీలు చేపట్టాలని కోరారు. ప్రత్యేక అధికారులకు ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను తొలగించాలని, పార్ట్ టైమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ ఉదో గులుగా గుర్తించి వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకపోతే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలలో తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, మండల బాధ్యులు వెంకట్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని కల్పన, ఉపాధ్యాయులు సుష్మ, స్వరూప, మంజుల, రాధ, సుజాత, ఉమాదేవి, సంధ్య, జ్యోతి, రజిత, అమీనా, బాలమని, సునంద, దేవేంద్ర, వసంత తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ కూలీ మృతి

**ఎల్లారెడ్డిపేట, (ప్రభాతవార్త) :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మంద రాంరెడ్డి(65) అనే వ్యవసాయ కూలీ మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రాంరెడ్డి వెంకటాపురం గ్రామానికి చెందిన మల్లారం పర్శరాములుకు చెందిన పొలం వద్ద వరి కొయ్యకాళ్లను దగ్గం చేయడానికి గురువారం కూలీపై వెళ్లాడు. వరి కొయ్యకాళ్లను దగ్గం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆయన్ని మంటలు చుట్టుముట్టాయని అట్టి దట్టమైన మంటలు అంటుకొని రాంరెడ్డి ఎప్పుడో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. పొలంలో పడి ఉన్న రాంరెడ్డిని ఓ కుక్క చూసి మొరగడంతో పక్క పొలం రైతు చంద్రయ్య సంఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న రాంరెడ్డిని సుంకరి అల్లె మహేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అల్లె మహేష్ వెంకటాపూర్ గ్రామస్తులు అపస్మారక స్థితిలో పడి ఉన్న రాంరెడ్డిని 108 అంబులెన్స్‌లో హుటాహుటిన సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆయన మరణించాడు. మృతునికి భార్య ప్రమీల కుమారుడు, కుమార్తె ఉన్నారు. వరికొయ్యలను దగ్గం చేస్తుండగా ప్రమాదవశాత్తూ మరణించిన రాంరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుండాడి వెంకట్‌రెడ్డి, భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర ప్రతినిధి ద్యావ దేవయ్య, నిమ్మ నారాయణరెడ్డిలు కోరారు.



## క్యాన్సర్ బాధితుడికి రూ.72,500లు సాయం

**ధర్మపురి, (ప్రభాతవార్త) :**

ధర్మపురి మండలం కుసునూరుపల్లి గ్రామానికి చెందిన గల్ఫ్ సేవా సమితి సభ్యుడు కోరండ్ల ప్రభాకర్‌రెడ్డి దుబాయ్‌కు వెళ్లగా క్యాన్సర్ వ్యాధి బారినపడడంతో కుసునూరుపల్లి గల్ఫ్ సేవా సమితి ఆధ్వర్యంలో బాధితుడికి రూ.72,500లు ఆర్థికసాయాన్ని గురువారం అందించారు. గల్ఫ్ సేవా సమితి అధ్యక్షులు సుంకు మధుసూదన్ మాట్లాడుతూ గల్ఫ్ సేవాసమితి పక్షాన గత కొన్ని సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు కొనసాగి స్తున్నామని, బాధితులకు అండగా ఉండేందుకు తమవంతు కొంత ప్రయ త్నం చేస్తున్నామని ఇప్పటి వరకు తమ సేవా సమితి పక్షాన రూ.15 లక్షల వరకు పలువురు బాధితులకు ఆర్థికసాయం అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుసునూరుపల్లి సర్పంచ్ లక్ష్మారెడ్డి, జైన ఉపసర్పంచ్ కుడికల మహేష్, గల్ఫ్ సేవాసమితి బాధ్యులు వేణుగోపాల్‌రెడ్డి, ఇందయ్య, మల్లారెడ్డి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### -- ఆరోగ్య తెలంగాణ కేసీఆర్ లక్ష్యం

### -- సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ లు అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. లబ్ధిదారులకు మొత్తం 80,500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. లబ్దిదారులకు ఆర్థిక సాయం మంజూరు అయ్యేలా కృషి చేసిన సిఎం కేసీఆర్,ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పిటిసి శైలజ - జితేందర్ రెడ్డి, ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు రావుల రమేష్, సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నార్ల అశోక్, గుంటి కిష్టయ్య, రావుల మల్లేశం, గుర్రాల వెంకటయ్య, సుదగోని కనుకయ్య, అక్కపల్లి కొమురయ్య, బీనపల్లి శ్రీనివాస్, బూడిద కిషోర్, పార్నంది స్వామి, కామెరా సంపత్, ఎడ్ల తిరుపతి రెడ్డి, సుధగోని సదయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్, పార్ణంది లక్ష్మయ్య, కొలిపాక కిరణ్, బినపల్లి మొండయ్య, సానగొండ సది, నాంపల్లి పరశురాములు, కామేర బొందయ్య, కొలిపాక శ్యాంప్రసాద్, బీనపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 25న పార్లమెంట్ మార్చ్ ఛలో ఢిల్లీ జయపద్రం చేయాలని గోడ పత్రికలు ఆవిష్కరణ

### -- ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

యువజన విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 25న పార్లమెంట్ మార్చ్ ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో కదలి రావాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉట్ల తిరుపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం జమ్మికుంటలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఛలో ఢిల్లీ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థి, యువత పాత్ర ప్రధాన మైందని తెలిపారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను దేశభక్తి, లౌకిక ప్రజాస్వామ్య ఆలోచనలను, నైతికత విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధీ అవకాశాల కోసం పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విద్యార్థి యువజన కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్టును రూపొందించి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని నూతన విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ఏఐఎస్ఎఫ్ సమర శంఖరావం పూరించడానికి నవంబర్ 25న ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ దేశ రాజధానిలో నిర్వహించబోతున్న కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో కదిలి రావడానికి పిలుపునిచ్చారు.



## జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)కు ఘన సన్మానం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

ఢిల్లీ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 13న జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు)కు ప్రముఖ ఆర్టిస్ట్, డప్పు వాయిద్యంలో అత్యుత్తమ నైపుణ్యత కనబరచినందుకు గాను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధకృష్ణ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ కళా రత్న అవార్డును అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్‌ను ఘనంగా సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జమ్మికుంట మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బలబత్తుల వీరస్వామి ముఖ్య సలహదారులు పత్తిపాక భాస్కర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిత్రకారునిగా, డప్పు వాయిద్య కళాకారునిగా జాతీయ కళా రత్న అవార్డు రావడం అభినందనీయమని మరింత బాధ్యతను పెంచిందని మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గాజుల భువనేశ్వర్, ప్రధాన కార్యదర్శి అంబాల రాజు, కందుకూరు వీరబ్రహ్మం, పొరండ్ల శ్రీనివాస్, గంగారపు రాజేందర్, మైదం రవి కుమార్, ఠాగూర్, శ్రీధర్, రాజ్‌కుమార్, శాతర్ల సంపత్, పులియాల విశ్వ కమల్, విరాట్, అఖిల్, గంగారపు శ్రీనివాస్, గంగార రమేష్, గంగారపు తిరుపతి, గంగారపు వెంకటేష్, మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట పత్తి మార్కెట్‌ను సందర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పత్తి మార్కెట్ ను మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి సందర్శించి పత్తి కొనుగోళ్ళను పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.... మార్కెట్ యార్డులో ఏ ధర అయితే పత్తి ఖరీదు దారులు నిర్ణయించారో మిల్లుల వద్ద కూడా అదే ధర ఉండేలా చూడాలని ఖరీదు దారులకు, మార్కెట్ అధికారులకు సూచించారు. రైతులు నష్టపోకుండా చూడాలని మార్కెట్ అధికారులకు తెలిపారు. అలాగే వెబ్రిడ్జ్ లో కూడా తూకాలలో మోసం (వ్యత్యాసం) రాకుండా చూడాలని తెలిపారు. రైతులకు మంచి గిట్టుబాటు ధరలు లభించాలని, రైతులు నాణ్యమైన పత్తిని నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిఅధిక ధరలు పొందగలరని రైతులకు తెలిపారు. రైతులు పండించిన పత్తిని ఒకేసారి కాకుండా (కొద్దికొద్దిగా) దశల వారిగా అమ్ముకోగలరని రానున్న రోజులలో పత్తి రేటు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, దాదాపుగా 10వేల రూపాయల ధర పెరిగే అవకాశాలు ఉన్నాయని, పత్తి గింజలకు, బేళ్ళకు, దూదికి మంచి డిమాండ్ ఉన్నదని చెప్పారు. గురువారం జమ్మికుంట మార్కెట్‌లో పత్తికి క్వింటాల్‌కి గరిష్టంగా 9050 రూపాయల ధర పలికిందని, గత వారం కింద పత్తికి గరిష్టంగా 9200 రూపాయల ధర పలికిందని, రైతుసోదరులు గమనించి గ్రామాలలో దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా పత్తి మార్కెట్ యార్డులో అమ్ముకోగలరని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనగంటి మల్లయ్య, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, కళ్ళెం సత్యనారాయణ రెడ్డి, పత్తి ఖరీదు దారులు, అడ్తిదారులు, మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డి, రైతులు, మార్కెట్ సిబ్బంది, గుమస్తాలు, హమాలీలు, దాడువైలు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని మేదరి వాడలో ఇటీవల జరిగిన అగ్ని



ప్రమాదంలో వీణవంక రమ, మొలుగూరి మధునమ్మ ఇండ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోగా గురువారం బాధితులకు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, తహశీల్దార్ బండి రాజేశ్వరి వారికి రూ. 8వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. వారికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం పరంగా సహాయం అందేలా చూస్తామని వారు తెలిపారు.

## బిపి, షుగర్ రోగాలను అదుపులో పెట్టేందుకే మెడికల్ కిట్‌లు

మల్యాల, ప్రభాత వార్త:

దీర్ఘకాలికంగా ఉండే బిపి, షుగర్ వంటి వ్యాధులను నియంత్రించేందుకే ప్రభుత్వం ప్రత్యేకించి మెడికల్ కిట్లను అందజేస్తుందని మల్యాల ఎంపిపి




మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ అన్నారు. గురువారం మల్యాల రైతు వేదికలో బిపి, షుగర్ నియంత్రణ మాత్రల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుమేహం, బిపి సమస్యలు ఉన్న వారు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం నేరుగా నెలకు సరిపడా మందులతో కూడిన బ్యాగులను అందిస్తుందని అన్నారు. మందులను క్రమం తప్పకుండా వాడాలని, ఇట్టి రోగాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. మండలంలోని 56 మందికి కిట్టులను అందజేసినట్లు మెడికల్ అధికారి చిలువేరు నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోతాను రవితో పాటు ఆరోగ్య కేంద్రం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 48.50 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా వివిధ హుండీలలో భక్తులు కానుకల రూపేనా సమర్పించిన వాటిలో నగదు ఆదాయం రూ. 48 లక్షల 50 వేల 566 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారి వెంకటేష్ తెలిపారు. ఇందులో బంగారం 16 గ్రాములు, మిశ్రమ వెండి కిలో 900 గ్రాములు, విదేశీ కరెన్సీలు 18 కూడా ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ మారుతి, ఈవో వెంకటేష్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.



## విద్య ద్వారానే చట్టాలను భద్రపర్చుకోవాలి

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేలా కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్న నేపథ్యంలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన వారమవుతామని ఎమ్మెల్యే జోగురామన్న స్పష్టం చేశారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మనబస్తీ మన బడి కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు గురువారం ఆయన భూమి పూ చేసి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షుడు అజయ్, మహిళా అధ్యక్ష, కార్యదర్శులు స్వరూపరాణి బొడగం, మమత, బీసీ పట్టణ అధ్యక్షులు దాసరి రమేశ్, మైనార్టీ నాయకులు సలీమ్ పాషా, కమిషనర్ శైలజ, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

### : ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. గురువారం జైనథ్ మండలంలోని మాండగడ గ్రామంలో గురువారం సప్తహా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే జోగురామన్న హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి గ్రామస్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ అరుంధతి వెంకటరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## ఇరు కుటుంబాలను పరామర్శించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న బుగ్గారం గ్రామానికి చెందిన పవార్ కాశిరాం మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన చౌహాన్ అంజిబాయి మరణించింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బలరాంతో పాటు చిత్రు నాయక్, మహిచంద్, బలిరాం, విలాష్, ఉపాధ్యాయులు ఉత్తమ్, ప్రకాష్, జ్యోతిరాం ఉన్నారు.

## ప్రయాణ ప్రాంగణం సమీపంలో గల ఆక్రమణల తొలగింపు

ముథోల్,ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రయాణ ప్రాంగణం ఎదుట గల అనుమతి లేని ఆక్రమణలను గురువారం ఉదయం తొలగించే ప్రక్రియ ఆర్టీసి అధికారులు ప్రారంభించారు. వ్యాపారస్తులు షెడ్ల తొలగింపును అడ్డుకున్నారు. దీంతో ఆర్టీసి అధికారులు, చిరు వ్యాపారుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమకు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమని వాపోయారు. చిరు వ్యాపారులు చేసుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని పేర్కొన్నారు. చిరు వ్యాపారులు వ్యాపారస్తులకు షెడ్డులను తొలగించేందుకు కొద్ది సమయం కేటాయించారు. ఆలోగా తాత్కాలిక షెడ్డులను తొలగించాలని లేని యెడల జేసీబి సయంతో తొలగిస్తామని స్పష్టం చేశారు. తమకు సంబంధించిన సమాన్ల తక్కువ సమయం లోనే తీసుకెల్లడం భారంగా మారు తుందని వ్యాపారస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఆర్టీసి డిప్యూటి ఆర్ఎం సురేష్ చవాన్, భైంసా డీపో మేనేజర్ అహీత, ముథోల్ తహసీల్దార్ శ్యాంసుందర్, సీఐ వినోద్‌రెడ్డి, ఎస్ఐ తిరుపతి, పంచాయతీ ఇవో పవన్ కుమార్ ప్రయాణ ప్రారంగణంలోనే ఉండి పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా ముథోల్ సీఐ, ఎస్ఐ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఆర్టీసి ఎస్ఐతో పాటు సిబ్బంది సైతం అక్కడే ఉండి తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఆర్టీసి డిప్యూటి ఆర్ఎం మాట్లాడుతూ ప్రయాణ ప్రాంగణంలో పెట్రోల్ బంకును ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా అవసరమైన చర్యలను ఇప్పటికి తీసుకు న్నామని వెల్లడించారు. 11 మంది వ్యాపారస్తులకు కొత్తగా నిర్మించే ఆర్టీసి షెడ్డులలో ప్రాధాన్యత కల్పిస్తామని వెల్లడించారు. దీంతో షెడ్డుల తొలగింపు ప్రక్రియ సజావుగా కొనసాగింది. ముథోల్ సీఐ,ఎస్ః ప్రత్యేకంగా ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## రాహుల్‌ను అభినందించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కూర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి అప్పాస్ రాహుల్ జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనందుకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అభినందించారు. అలాగే జాతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చాలన్నారు. నవంబర్ 22వ తేదీ నుంచి 27 వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పసిపిల్లల కోసం తయారు చేసిన కూలర్‌ను రాహుల్ ప్రదర్శించబోతున్నాడు. ఈ ప్రదర్శనలో గైడ్ టీచర్ నాగరాజు కూడా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ శాసన సభ్యులు ఎమ్మెల్యే జోగురామన్న విద్యార్థికి రూ.5వేలు ప్రోత్సాహకంగా అందించారు. ఈ కార్యక్రమం ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ మండల ఎంపీపీ మారిశెట్టి గోవర్దన్, రైతుబంధు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ జైనథ్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, యువజన నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రయ్య పాల్గొన్నారు.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న ఝార్ఖండ్ ఆర్ఎస్ఎస్ ఇంచార్జి

బాసర,ప్రభాతవార్త :



బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారిని గురువారం ఝార్ఖండ్ రాష్ట్ర ఆర్ఎస్ఎస్ ఇంచార్జి విశ్వనాథ్ భోగి గురువారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయనకు స్థలం విశిష్టత గురించి అర్చకులు వివరించారు. వీరి వెంట నాగభూషణ విద్యాలయం, ప్రధానోపాధ్యాయులు బాబురావు పటేల్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి సాయినాథ్ పటేల్, ఆర్ఎస్ఎస్ బాసర ఖండ ఇంచార్జి సంజయ్ ఉన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలిసిన బాసర బీజేపి నాయకులు

బాసర,ప్రభాతవార్త :



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే జైలు నుండి బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. హైదరా బాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాసర మండల బీజేపి నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, బాసర బీజేపి పట్టణాధ్యక్షులు సుభాష్ యాదవ్, విలాస్ యాదవ్ కలిసి ఎమ్మెల్యే రాజాసింగ్‌ను శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రతిమతో పాటు ప్రసాదాలను అందజేశారు.

## పాముకాటుతో లేగ దూడ మృతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని దేవాపూర్ గ్రామానికి చెందిన దాతాజీ రాము యొక్క చిన్న లేగ దూడ ఆకస్మాత్తుగా మరణించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రతి రోజులగా పొలంలో ఆ రైతు ఎడ్లను మేపుతూ ఉండగా చిన్న ఎద్దు ఆకస్మాత్తుగా పడిపోవడంతో మండల పశువైద్యాధికారికి సమాచారాన్ని అందించారు. వెంటనే డాక్టర్ వచ్చి లేగదూడను పరిశీలించి పాముకాటుతో మరణించినట్లు డాక్టర్ దూద్‌రాం నిర్ధారించారు. ఎద్దు చనిపోవడంతో రైతు కుటుంబం బాధపడడం జరిగింది. మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు కోరారు.

## విద్యార్థులకు ప్రయాణిలక బద్ధంగా బోధించాలి

ముథోల్,ప్రభాతవార్త :



విద్యార్థులకు ప్రయాళిక బద్ధంగా విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి జి.మైసజీ అన్నారు. గురువారం మండల కేంద్రమైన బాసరలో కాంప్లెక్స్ సమావేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయంగా లెసన్ ప్లాన్‌తోపాటు బోధనలో టీచింగ్ లెర్నింగ్ సామాగ్రిని ఉపయోగించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎస్ ప్రోగ్రామ్‌లను అమలు చేస్తుందని వెల్లడించారు. విద్యార్థులకు అభిరుచికి అనుగుణంగా బోధన చేయడం వల్ల త్వరగా అర్ధమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి అమర్నాథ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం ఆసిఫాబాద్ జిల్లాలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని పలు రాజకీయ, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్తానిక అంబేద్కర్ చౌక్ వద్ద అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వశాఖల్లో కొందరు అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహించడం బాధాకరమన్నారు.



దీనిపై పలు సంఘటనలకు సంబంధించి వార్తలు పత్రికల్లో వచ్చినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. 3 కోట్ల విలువల గల బియ్యం కుంభకోణంతో పాటు భూములు, కళ్యాణలక్ష్మి పథకంలో అవినీతికి పాల్ప డిన అధికారులపై ఎటు వంటి కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తు న్నారని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి భద్రి సత్య నారాయణ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్ కుమార్, నాయకులు అర్షద్ హుస్సేన్, సరస్వతి, ప్రభాకర్, ఆత్మారాం, తిరుపతి, దినకర్, చిరంజీవి,అంబాల రవి, ప్రవీణ్, చరణ్, ధర్మయ్య, కొడిసెల కార్తిక్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రదర్శనల ద్వారా ఆదివాసీ ఉత్పత్తులకు ప్రచారం లభిస్తుంది

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



ప్రదర్శనల్లో ఆదివాసీ గిరిజన సంస్కృతి , సంప్రదాయాలను నగరవాసులకు తెలియజేయడంతో పాటు వారి ఉత్పత్తులకు ప్రచారం లభిస్తుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని గిరిజన మ్యూజియం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి, గిరిజన హస్తకళలు,ఆహారం, మూలికల అమ్మకాలపై ప్రదర్శనలను ఎమ్మెల్యే సందర్శించారు. ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను నేటి నాగరిక ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో గిరిజన చిత్రకళ, హస్తకళ ప్రదర్శనను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా లాలాలజపతిరాయ్ వర్ధంతి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



స్వాతంత్ర్య సమరయోధుడు లాలాలజపతి రాయ్ వర్ధంతిని జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఎంపీపీ మల్లికార్జున్ నివాసంలో లాలాలజపతిరాయ్ వర్ధంతిని జడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేని . అనంతరం ఆయన మాట్లాడుతూ సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో లాఠీ దెబ్బలు తగిలి మృతిచెందారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకన్న,సర్పంచ్‌లు శ్రీనివాస్, భీమేష్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండలంలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించడానికి ముఖ్య అథితులు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌లకు చింతలమానేపల్లి ఎస్ఐ గుంపుల విజయ్, మండలంలోని ప్రజా ప్రతినిధులు, పోలీసుల సిబ్బందితో కలిసి భాజాభజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో 6 అంతర్‌రాష్ట్ర రహదారులు నిర్మించామని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పి సురేష్‌మాట్లాడుతూ ప్రతీ పౌరుడు యూనిఫాం లేని పోలీస్ అని ప్రతీ ఒక్కరు బాధ్యతగా మెలగాలని అన్నారు. మండలంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు, ఏఆర్‌ఎస్పి భీంరావు,డీఎస్పి కరుణాకర్, సీఐలు బుద్దె స్వామి,రవీందర్, ఎస్ఐలు వెంకటేష్, జగదీష్,ఎంపీపీ దుబ్బుల నానయ్య, జడ్పిటిసి దుబ్బుల శ్రీదేవి,మండలంలోని ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలి

జైనూర్,ప్రభాతవార్త :



ప్రజలు నగదు రహిత లావా దేవీలపై అవగాహన కలిగి ఉండాలని సహకార బ్యాంకు ఎఫ్ఎల్‌సీ లోక రామరెడ్డి అన్నారు. గురు వారం మండలం లోని జామ్ని గ్రామంలో నాబార్డ్ సౌజన్యంతో సహకార బ్యాంకు ఆధ్వ ర్యంలో ప్రజలకు అవగా హన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. సహకార బ్యాంకు ద్వారా రైతులకు సహకాలంలో రుణాలు అందించి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్, సీఈఓ జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## బాసర స్కూల్ కాంప్లెక్స్‌లో తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం

బాసర, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బాసర మండలంలోని ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు బాసర స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో తొలిమెట్టు నిర్వహణలో సంబంధించి నమూనా పాఠ్యబోధన నిర్వహించడం జరిగింది. పాఠ్యాంశాల బోధనను మెరుగుపరుచుకునేందుకు బోధనోపకరణ సామాగ్రి వినియోగం, తయారి గురించి సూచనలు చేయడం జరిగింది. విద్యార్థుల హాజరు మెరుగుపరచుకోవడానికి చేపట్టాల్సిన చర్యలను చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరు అయిన మండల విద్యాధికారి మైసాజి మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని విద్యార్థులను అన్ని విషయాల్లోనూ కనీస సామర్థ్యాలు సాధించేలా పనిచేయాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ మైసాజీ, మండల నోడల్ అధికారి అమర్‌నాథ్, కాంప్లెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, సీఆర్‌పి మహేష్‌కుమార్, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోస్టర్ల విడుదల

జైనూర్,ప్రభాతవార్త :



ఈనెల 18 నుండి 20 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బిగ్గెస్ట్ ఫోటో ట్రేడ్స్ సభలో యువకులు పాల్గొనాలని ఫోటో గ్రాఫర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆత్రం మాదవ్‌రావు పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు సభకు సంబంధించిన పోస్టర్లను తహసీల్దార్ సమీర్ అహ్మద్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 20 వరకు హైదరాబాద్‌లో బిగ్గెస్ట్ ఫోటో ట్రేడ్స్ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువకులు అధిక సంఖ్యలో ఈ సభలో పాల్గొని వారి ప్రతిభ కనబర్చాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన క్యాదర్శి సిండె రాజు, ఆర్ఐ సుధాకర్, ఫోటో గ్రాఫర్లు దత్త, రాము తదితరులు ఉన్నారు.

## దినసరి కార్యాచరణ యాప్‌లో ఆప్‌లోడ్ చేయాలి

జైనూర్,ప్రభాతవార్త :

అంగన్‌వాడీ టీచర్లు విధి నిర్వహణలో భాగంగా ప్రతీరోజు చేసే కార్యక్రమాలు యాప్‌లో ఆప్‌లోడ్ చేయాలని జైనూర్ ఐసీడీఎస్ సీడీపీఓ ఇందిరమ్మ అన్నారు. గురువారం జైనూర్ మండలంలోని మూడు క్లస్టర్ల అంగన్‌వాడీ టీచర్లకు కొత్తగా ఏర్పాటు ఏసిన ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారులకు



రోజు వారి హాజరు, ఆహార పంపిణి, ఇమ్యూనైజేషన్ లాంటి వాటిని యాప్‌లో ఎప్పటికప్పుడు ఆప్‌లోడ్ చేయాలని సూచించారు. రాను రాను రిజిస్టర్లలోనే కాకుండా ఆన్‌లైన్‌లో వివరాల నమోదు కోసం ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకు నిరావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ గోపాలకృష్ణ, డివిజన్ కో ఆర్డినేటర్ చందు, సూపర్‌వైజర్ పింటుబాయి, లైలా, సిబ్బంది, శారద, రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

# విజయవంతంగా 3కె రన్

- యూత్ కాంగ్రెస్ నేత ఆధ్వర్యంలో రన్ నిర్వహణ
- విజేతలకు నగదు బహుమతుల అందజేత



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో గురువారం చేపట్టిన 3కె రన్ విజయవంతంగా జరిగింది. మండల కాంగ్రెస్ యూత్ నాయకుడు ఇనుముల ప్రదీప్ ఆధ్వర్యంలో ఈ 3కె రన్ చేపట్టారు. ఈ రన్‌లో ఇటీవల జరిగిన ఎస్ఐ, కానిస్టేబుల్ వ్రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులతోపాటు, వాకర్స్, పలువురు ఆసక్తిపరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. కాగా ఈ పోటీల్లో వరుసగా తాటిగంటి పవన్ మొదటి బహుమతి రెండు రూపాయలు, అల్లం రాజు రెండవ బహుమతి వెయ్యి రూపా యలు, కొత్తూరు సాయి కుమార్ మూడవ బహుమతి 500 రూపా యలను గెలుచుకోగా, ముఖ్య అతిథి చేతుల మీదుగా ఈ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఏడవేన సంపత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్, తీగల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చొప్పరి సంపత్, అనుము గోపి, ఏడవేన కమలాకర్, పారుపల్లి యూత్ గ్రామ అధ్యక్షులు బోడ రత్నాకర్ తదితరులున్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించే సత్తా టిబిజికెఎస్‌కే ఉంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించే సత్తా టిబిజికెఎస్‌కే ఉందని యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఓసిపి 3, డి సెక్షన్‌ను గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. త్వరలోనే జనరల్ మజ్దూర్ కొరత తీర్చడమే కాకుండా హెచ్ఇఎంఎం, ఈపీ గ్రేజర్ల ప్రమోషన్లను కూడా త్వరలోనే ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మితమయ్యే ఎస్అండ్‌డి సెక్షన్‌కు సంబంధించిన పూర్తి సౌకర్యాలు కల్పించిన తర్వాతనే కొత్త నిర్మాణాలలోకి తరలించాలని, టాయిలెట్లు కూడా అందుబాటులో లేవని అయిలి శ్రీనివాస్ దృష్టికి కార్మికులు తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తయాజమాన్యం దృష్టికి త్వరలోనే ఈ సమస్యలపై తీసుకుపోయి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ప్రాజెక్ట్ సెక్రటరీ బేతి చంద్రయ్య, తోకల సమ్మయ్య, కోళ్ల కనకయ్య, సుంకరి వెంకటేష్, దాసరి శ్రీనివాస్, రాజమౌళి, చంద్రమౌళి, రాకేష్ కుమార్, తౌటం శ్రీను, కందుల కుమారస్వామి, తోట కొమురయ్య, గౌడ కొమురయ్య తదితరులున్నారు.

# ప్రీ రిపబ్లిక్‌డే పరేడ్‌కు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



ఢిల్లీ నిర్వహించే గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొనేందుకు ఈ నెల 20 నుండి 29 వరకు గుజరాత్‌లోని సర్దార్ పటేల్ యూనివర్సిటి ఆనంద్ లో జరిగే ప్రీ రిపబ్లిక్ పరేడ్ శిక్షణ శిబిరానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ దనిశెట్టి రాగశ్రీ ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడుతుందని, మంచి క్రమశిక్షణ అలవడుతుందని, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, ఎన్ఎస్ఎస్ ద్వారా మంచి సేవా ధృక్పథం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రజిత అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు, సామాజిక సాధనకోసం పోరుయాత్ర

## జగిత్యాల జిల్లా బిసి అధ్యక్షుడు నాగరాజు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



చదువు,సామాజిక సాధన కోసం బిసి విద్యార్థి యువజన పోరుయాత్ర ఈ నెల 28 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గాజుల నాగరాజు తెలిపారు.ఈ మేరకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన వేదికలో బిసి విద్యార్థి,యువజన సంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి,చర్చించినట్లు నాగరాజు పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపు మేరకు పోరుయాత్రను బిసిలందరు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం....**

ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నాగరాజు విమర్శించారు.బిసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనవరి 8న వేలాదిమంది విద్యార్థులతో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంట భార్గవరామ్,గుగ్గిళ్ల సత్యనారాయణ,బాలె వరుణ్‌కుమార్,గాలిపల్లి గంగాప్రసాద్,పెండ్యాం చిన్న గంగాధర్,మగ్గిడి గంగాధర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెప్టెన్ లక్ష్మీకాంతారావు జన్మదిన వేడుకలు

కరీంనగర్, ప్రభాతవార్త :



ప్రత్యేక తెలంగాణ సాధనలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వెన్నంటి ఉండి బలం చేకూర్చిన గొప్ప నాయకులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావతి సలీం అన్నారు. గురువారం నగరంలోని తెలంగాణ చౌక్‌లో లక్ష్మీకాంతారావు 84వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నగర మేయర్ సునీల్‌రావు, జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఖదీర్‌కు ఆర్థిక సాయం కింద 51 వేల రూపాయల చెక్కును అందజేశారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునిల్‌రావు మాట్లాడుతూ... కెప్టెన్ లక్ష్మీకాంతారావుకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చి సంతోషంగా జీవించేలా ఆశీర్వాదం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేచినేని అశోక్‌రావు, ఉయ్యాల శ్రీనివాస్, జీఎస్ ఆనంద్, గంటల మహేందర్, రవీందర్‌రెడ్డి, శి, అత్తపురం రాజు, చిన్న, ఫిరోజ్, మహమూద్, వంశీ, తిరుపతి, అఖిల్, దామోదర్, ఇమ్రాన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిలను కలిసిన ఓసీ జేఏసీ నేత పోలాడి రామారావు

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల కేంద్ర సమీపంలోని ఈదులగట్టేపల్లి కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారి అయిన గురువారం పాదయాత్ర ప్రారంభించిన వైఎస్ షర్మిలను ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన ఓసీ సామాజిక వర్గాల పేదలకు రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రం కల్పించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రాష్ట్రంలో అమలు చేయడంలో నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ తక్షణమే అమలు చేయాలని ఓసీ సామాజిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన న్యాయమైన ఉధ్యమానికి తాము పూర్తిగా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చిన వైఎస్ షర్మిలకు ఓసీ సంఘాల జేఏసీ తరఫున పోలాడి రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి గని కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నిందలు వేసుకుంటూ మోసం చేస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ కన్వీనర్ మాలెం మధు ఆరోపించారు. ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిని ఆయన సందర్శించి కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిలో 49శాతమే కేంద్రం వాటా, 51శాతం రాష్ట్రం వాటా ఉందని, సంస్థను ప్రైవేటీకరణ చేయమని ప్రధాని అనడం, వెంటనే తెరాసా మంత్రి స్పందించి ప్రధాని స్థాయిలో ఉండి అబద్ధాలు మాట్లాడుతున్నారని పరస్పరం బురద జల్లుకుంటున్నారని, సింగరేణిని కమీషన్లకు కక్కుర్తి పడి అమ్ముకుంటూ కార్మికుల బతుకులను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణతో డిపెండెంట్ ఉద్యోగాలు, పెన్షన్లు, జీతాలు తగ్గే అవకాశం ఉందని, దీన్ని కార్మికుల గ్రహించాలని అన్నారు. ఆయన వెంట నాయకులు కంది మల్లికార్జున్, రాజ్ దాసరి, సందా బాలక్రిష్ణ, ఇరుగురాల్ల సునీల్, కట్ట సతీష్ తదితరులున్నారు.

# ఉదయం,రాత్రి సైకిల్‌పై తిరుగుతూ పర్యవేక్షిస్తున్న ఎస్సై

## -యువతకు భవిష్యతుకు దిశా నిర్ధేశాలు సూచిస్తు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రజల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఉండాలంటే పోలీసులు 24గంటలు పని చేయాల్సిందే కాని కొంతమంది పోలీసులు నామమాత్రంగా విధులు నిర్వహిస్తూ అంతా సక్రమమే అని చెప్తారు. కానీ సంఘటన జరిగినప్పుడు మాత్రం కానిస్టేబుల్ నుండి డీఎస్పీ, ఎస్పీ వరకు పర్యవేక్షిస్తారు. కానీ సుల్తానాబాద్ ఎస్సై ఉపేందర్‌రావు ఒక వినూత్న పద్ధతికి నాంది పలికారు. ఉదయం, రాత్రి అని తేడా లేకుండా ఒక్కో రోజు ఒక్కో గ్రామంలో, మున్సిపల్ పట్టణంలో గల్లి గల్లిలో సైకిల్‌పై తిరుగుతూ యువకులతో మాట్లాడుతూ వారి భవిష్యత్‌కు దిశా నిర్ధేశాన్ని సూచిస్తున్నారు. బాడీ ఫిట్నెస్‌పై యువకులకు అవగాహన కల్పిస్తున్నారు. పర్యవేక్షణలోభాగంగా పలు అనుమానిత వ్యక్తుల కదలికలను గమనిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. పలు విషయాలపై అడిగి తెలుసుకుంటున్నారు. మాములు వ్యక్తిగా ఎస్సై ఉపేందర్‌రావు సైకిల్‌పై తిరగడాన్ని చూసి ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. యువత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యంవైపు పయనించి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొచ్చి వారి కలలను సాకారం చేయాలని యువతకుమంచి సందేశాన్ని అందిస్తున్నారు. ఎస్సై ఉపేందర్‌రావు సుల్తానాబాద్‌లో విధులు నిర్వహి స్తున్నప్పటి నుండి అందరితో కలిసి మెలిసి ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్ అను గుణంగా పనిచేస్తున్నారని, ఏది ఏమైనప్పటికి ఇలాంటి అధికారి సుల్తానాబాద్‌లో విధులు నిర్వహంచడం అభినంద నీయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# వివాహిత బావిలోకి దూకి ఆత్మహత్యగా అనుమానం ?

## వ్యవసాయ బావిలో గాలింపు చర్యలు చేపట్టిన పోలీస్ శాఖ
## సంఘటన స్థలాన్ని పరిశీలించిన రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావ్





చిగురుమామిడి, ప్రభాతవార్త

భార్య భర్తల సెల్ ఫోన్ గొడవ చిలికి చిలికి గాలి వానగా మారి భార్య, భర్త మీద కోపంతో వ్యవసాయ బావిలో దూకి చనిపోయినట్లుగా అనుమానంతో ఓ వ్యవసాయ బావి వద్ద విడిచిన చెప్పుల ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టిన సంఘటన చిగురు మామిడి మండలం నవాబుపేట గ్రామంలో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గూళ్ళ సాయికృష్ణకు బైరాన్‌పల్లికి చెందిన కృష్ణవేణితో గత ఆరు నెలల కిందట వివాహం జరిగిందని, కొద్ది రోజుల పాటు సజావుగానే కాపురం కొనసాగినప్పటికి తరుచు సెల్ ఫోన్ మాట్లా డుతున్న భార్యపై కోపం పెంచుకున్న భర్త సాయికృష్ణ తరుచు గొడవ పడేవాడని ఇదే క్రమంలో బుధవారం రోజున భార్య భర్తలు ఇద్దరు గొడవ పడిన నేపథ్యంలో భార్య ఫోన్ మాట్లాడే సందర్భంలో భర్త ఫోన్ తీసుకొని పగలకొట్టడంతో గొడవ తారాస్థాయికి చేరడం, భర్త మీద కోపంతో సమీప వ్యవసాయ బావిలో దూకి భార్య ఆత్మహత్య చేసుకొన్నట్లుగా అనుమానంతో భావించిన భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధు మేరకు పోలీస్ శాఖ, గజ ఈతగాళ్ళు, అగ్నిమాపక ఫైర్ సిబ్బంది సంయుక్తంగా బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం సాయంత్రం సమయం వరకు కూడా గాలింపులో కృష్ణవేణి ఆచూకీ లభించలేదు. నాలుగు కరెంట్ మోటార్లతో బావిలోని నీరు తోడించే ప్రయత్నాలు పోలీస్ శాఖ ముమ్మరంగా చేస్తుంది. సంఘటన స్థలాన్ని రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావ్, సీఐ శశిధర్‌రెడ్డి సందర్శించి ఘటన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సై దాస సుధాకర్ సంఘటన స్థలం వద్ద తన సిబ్బందితో నిరంతరం శ్రమిస్తున్న తీరు గ్రామస్థుల్లో ధైర్యాన్ని కలిగించింది. కేసులో ఎన్ని మలుపులు తిరుగుతాయో, బావిలో మృతదేహం లభ్యం అవుతుందా ? లేదా మరే ఇతర కారణాలు ఏమైనా బయటకు వస్తాయా అనేటువంటి అనుమానాలు గ్రామస్థలు వ్యక్తం చేస్తున్నారు. గూళ్ళ సాయికృష్ణతో బాటు తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం.

## మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్‌కు జరిమానా, జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మద్యం సేవించి లారీ నడిపిన డ్రైవర్ ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హరీష్ లాల్ యాదవ్‌కు 4వేల రూపాయల జరిమానాతోపాటు ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ పెద్దపల్లి జూనియర్ సివిల్ జడ్జి రాణి తీర్పు ఇచ్చారు. ఇటీవల పట్టణంలో ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో హరీష్ లాల్ యాదవ్ పట్టుబడగా గురువారం కోర్టులో హాజరు పరిచారు. దీంతో జడ్జి ఈ శిక్ష విధించారు. మద్యం సేవించి ఎవ్వరూ వాహనాలు నడపవద్దని, నడిపితే శిక్షార్హులవుతారని సిఐ అన్నారు.

## పని ఉందని తీసుకేళ్లీ ఆత్యాచారయత్నానికి ఒడిగట్టాడు

ప్రభాత వార్త ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మడలంలో అమానుషమైన ఘటన చోటు చెసుకుంది కూలీ పని కోసం వేచి చూస్తున్న మహిళను తన వద్ద పని ఉందని చెప్పి బండిపై తీపుకెళ్లి ఆత్యాచారయత్నానికి ఒడిగట్టాడు నాలుగు గంటలు నరకం చూపించాడు ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సిరిసిల్ల లెబర్ అడ్డా మీదకు పని కోసం వచ్చిన 45 ఏళ వంయసున్న మహిళను దుండగుడు తన వద్ద పని ఉందని నమ్మబలికాడు తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ వద్ద ఉందని మహిళకు చేప్పాడు నమ్మిన ఆ మహిళ అతని ద్విచక్రవాహనంపై ఎక్కి వెళ్లింది లక్ష్మీపూర్ గ్రామం దాటి ఇల్లంతకుంట మండల శివారులోని గండ్ల పోచమ్మ అగవీ ప్రాంతంలో బండి ఆపాడు అడవిలోకి తీసుకెళ్లి ఒంటిపై బట్టలు విప్పించి వివస్త్రను చేశాడు కోరిక తీర్చాలంటూ నాలుగు గంటల పాటు నగ్నంగా కూర్చోబెట్టినట్లు బాధితురాలు పోలీసుల ముందు భోరున విలపిస్తూ తనకు ఆరోగ్యం బాగా లెదని ఆమహిళ అక్కడి నుంచి తప్పించుకోని బయటపడి పోలీసులను ఆశ్రయించింది విషయం తెలుసుకు సిరిసిల్ల సిఐ ఉపేందర్ ఆధ్వర్యంలో ఇల్లంతకుట ఎస్సై మహేందర్ తన పోలీసు సిబ్బందితో లక్ష్మీపూర్ గుట్టలు జలెడ పట్టారు పలు సీసీ పుటేజీలను సేకరించారు మహిళ పోలీసుల రక్షణలో బాదిత మహిళ సఖీ సెంటర్లో ఆశ్రయం పోందుతుంది కెసునమోదు చెసిన పోలీసులు సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో నిందితున్ని పట్టుకునేందుకు మమ్మురం గాలింపులు చెపట్టారు

## సాయిబాబా ఆలయంలో ఘనంగా సత్సంగం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో కొలువై ఉన్న సాయిబాబా ఆలయంలో మహిళలు, భక్తులు సత్సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో కార్తీకమాస చివరి గురువారం సందర్భంగా సత్సంగం అంగరంగ వైభవంగా జరిగింది. సాయిబాబాపై భక్తులు ఆలపించిన భజనలు మైమరపించాయి. షిరిడీ సాయిబాబా జీవితచరిత్ర, బాబాపై మహిళా భక్తులు పలు రకాల కీర్తనలు, చేసిన భజనలతో తన్యత్వం చెందగా, భక్తి భజనలు ఆహుతులను ఎంతగానో ఆలపించాయి. అనంతరం భక్తులకు నిర్వాహకులు, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో డా. సతీష్‌కుమార్, నాగుల కిషన్‌గౌడ్, మార కైలాసం, కంచి కిషన్, ఆలయ అర్చకులు వేణుగోపాలచార్యులు, ఏ. కిషన్‌రావు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పలువురు వడ్డెర కులస్థులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణానికి చెందిన పలువురు వడ్డెర కులస్థులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా గురువారం వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రం కెసిఆర్ పాలనలో పూర్తిగా విఫలం అయ్యారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ కౌన్సెలర్లు భూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమాన్, తూముల సుభాష్ రావు, బొడ్డుపల్లి శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, పూదరి చందు, ఎండి. సర్వర్ పాషా, ఎండి. ఫిరోజ్ ఖాన్, గన్నమనేని తిరుపతి రావు, దొడ్డుపల్లి తిరుపతి, దాసరి క్రిష్ణయ్య, అంగడి కుమార్, నల్లాల సురేష్, భార్గవ్, జుబేర్ తదితరులున్నారు.

## పెన్షనర్స్ సమస్యలపై మంత్రి కెటిఆర్‌కు వినతి
### జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఉద్యోగుల(పెన్షనర్ల) సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో మంత్రి కెటి. రామారావుకు వినతిపత్రం సమర్పించామని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. హెల్త్ కార్డులపై అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో నగదు రహిత వైద్యసేవలు అందించాలన్న ప్రభుత్వ ఆదేశాలను విస్మరిస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని, మెడికల్ రీయింబర్స్మెంట్ నిధులు, కరువుభత్యం బాకాయిలు విడుదల చేయాలని, ప్రతినెల మొదటి తేదినే పెన్షన్ జమచేయాలని, జగిత్యాల జిల్లాలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులతో పాటు జిల్లా అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్, ప్రదాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథంలు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేస్తా
### - ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కుంభ కోణంలో మోసపోయిన బాధితులకు సరైన న్యాయం చేయిస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హామీ ఇచ్చారు. గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు నిర్వహించిన ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సబ్ కాంట్రాక్టర్లు అయిన మోహన్ గౌడ్, గుండు రాజుల నుంచి డబ్బులు వసూలు చేసి బాధితులకు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. రాజన్న అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఐ. క్రిష్ణ, ఇ. నరేష్, చిలుక శంకర్ పాల్గొని అమాయక కార్మికుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన దళారుల నుంచి డబ్బులు ఇప్పించాలని వారు కోరారు.

## తొలిమెట్టు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వం పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన తొలిమెట్టు లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని పెద్దపల్లి డిఇఓ మాధవి అన్నారు. గురువారం మండలంలోని కన్నాల జడ్పిహెచ్‌ఎస్ కాంప్లెక్స్ స్కూల్‌లో ప్రైమరీ లెవల్ కాంప్లెక్స్ సమావేశం హెచ్ఎం ఇ. మాధురి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఇఓ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సూక్ష్మ సామర్థ్యాలను పెంపొందించేలా సరైన టిఎల్ఎం ఉపయోగించి బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ కూడా పాఠ్య ప్రణాళికలు రాసి బోధించాలని సూచించారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల విద్యాధికారి డి. లక్ష్మి, మండల నోడల్ అధికారి జింక మల్లేశం, ఆర్‌పిలు, ఉపాధ్యాయులున్నారు.

## మూడు ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఓసిపి 5 విస్తరణలో భాగంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ఇచ్చిన హామీ మేరకు సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో గోదావరిఖని, సమీప పరిసర ప్రాంతాల్లో స్పెషల్ ప్యాకేజీ కింద తిలక్ నగర్ డౌన్ ఏరియా, జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం, గాంధీనగర్ స్విమ్మింగ్ ఫూల్ పార్కులో ఏర్పాటు చేసిన ఆర్ఓ వార్ ప్లాంట్స్ ప్రారంభోత్సవం గురువారం నిర్వహించారు. ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. 30లక్షల రూపాయల విలువలతో వీటిని ఏర్పాటు చేసిన జిఎం కల్వల నారాయణ తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఎఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం ఎం. రాంమోహన్, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, జిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, డిజిఎం పర్సనల్ సిహెచ్. లక్ష్మినారాయణ, డిజిఎం సివిల్ నవీన్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, సర్వే అధికారి పి. ప్రభాకర్, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, కార్పొరేటర్ శిరీష ఉన్నారు.

## శైలేంధర్‌రెడ్డిని కలిసిన యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మల్లేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నూతనంగా ఎన్నికైన యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ గురువారం జగిత్యాల జిల్లా బిజెపి నాయకులు డా. ఎడమల శైలేంధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలువగా, ఆయన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బల్కం మల్లేశం యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. వెంట బిజెపి పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి లింగంపేట రాజన్న, జిల్లా కార్యాలయ కార్యదర్శి నలువాల అశోక్, నాయకులు మల్లేష్ యాదవ్, సరిగెల రాజలింగం, సిరికొండ శేఖర్, కోటగిరి వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దేశంలోనే ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పర్యటించారు. మల్లాపూర్ గ్రామంలో 25లక్షలతో నిర్మించే ప్రాథమిక సహకార సంఘం నూతన గోదాం నిర్మాణ పనులను భూమి పూజ చేసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షన పొందిన 68 మంది లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం పత్తిపాక గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డు పనులను ప్రారంభించి ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మారం తహశీల్దార్, ఎంపిడిఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.

# బాలలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దండి

- జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్



**మానకొండూర్, ప్రభాతవార్త:** నేటిబాలలే రేపటి భావిభారత పౌరులని, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగా వైద్య శిభిరాలను నిర్వహించి వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ బారుల పాఠశాలలో నిర్వహించిన యూనివర్సల్ హెల్త్ మెగా క్యాంపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి బాలలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మెగాహెల్త్ క్యాంపుల ద్వారా కంటి, దంత, జనరల్, ఫిజకల్ చెకప్, రక్తపరీక్ష, థైరాయిడ్, లివర్ ఫంక్షన్ తదితర 12రకాల పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పిల్లలకు అవసరమైన చికిత్సతో పాటు మందులను కూడా అందించాలని సూచించారు. మెరుగైన చికిత్స అవసరమైన పిల్లలను ఆసుత్రులకు తరలించి వైధ్యాన్ని అందించాలని సూచించారు. అనంతరం చికిత్స కొరకు పిల్లలకు ఇచ్చిన ఫారాలను, మెడికల్ కిట్లను కలెక్టర్ పరిశీలించి పిల్లలతో కాసేపు మాట్లాడారు. మెరుగైన వైద్యసేవలను అందించినప్పుడే విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం అందించగలమని అన్నారు. 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 530 విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.సూర్యప్రకాష్‌రావు, ప్రిన్సిపల్ కే.శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.శివప్రసాద్, డాక్టర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వృత్తి ఎంతో బాధ్యాతయుతమైనది

- డీఈఓసీహెచ్ వివిఎస్ జనార్ధన్‌రావు



**మానకొండూర్, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల వృత్తి ఎంతో ఉన్నతమైనది, బాధ్యాతయుతమైనదని డీఈఓ జనార్ధన్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశాలు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈఓ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుటకు శాయశక్తుల ప్రయత్నించాలని ఉపాధ్యాయులకు సూచించారు. భాషా నైపుణ్యాలను, గణిత పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు ప్రాథమిక స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్ధిన బాసర ఎన్ఎంఎంఎస్‌లు అందుకునేలా కృషి చేయాలని సూచించారు. సమాజంలో ఉపాధ్యాయులను గొప్పగా ఆదరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంబటి వేణుకుమార్, సెక్టోరల్ అధికారి అశోక్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు డి.శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బాలలపై వేధింపులు, బాల్య వివాహాల నివారణకు అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలి

- జిల్లా సంక్షేమ అధికారి కె. సబితా కుమారి



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రజ్వల సంస్థ అంగన్ వాడీ కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సే దోస్తీకార్యక్రమం గురించి నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా సంక్షేమ అధికారి కె. సబితా కుమారి పాల్గొని చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ప్రజ్వల సంస్థ ఇచ్చిన శిక్షణ అంశాలను అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ అంశాలు అంగన్‌వాడీ టీచర్లకు, గర్భిణీలకు, పిల్లలకు ఉపయోగపడతాయి కావున పెద్ద ఎత్తున అవగాహణ కల్పించాలని అన్నారు. చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ... పిల్లల అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక నేరాలపై అంగన్‌వాడీ టీచర్లు ఏ విధంగా కృషిచేయాలని, 1098, 181, 100, 1930 నెంబర్ ఏ విధంగా ఉపయోగించుకోవాలని అనే అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చైల్డ్ లైన్ 1098 వారు రూపొందించిన లైంగిక నేరాల నిరోధక చట్టం 2012, బాల్య వివాహ నిషేద చట్టం 2006 పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల సంస్థ కో ఆర్డినేటర్ సురేష్, సఖి ఆడ్మిన్ లక్ష్మి చైల్డ్ లైన్ 1098 టీం మెంబర్ నరేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలో ప్రతి ఉపాధ్యాయుడు తొలిమెట్టు లక్ష్యాలను సాధించాలి

- డిఈఓ సిహెచ్.వి. జనార్ధన్ రావు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రాథమిక స్థాయిలో ప్రతి ఉపాధ్యాయుడు తొలిమెట్టు లక్ష్యాలను సాధించాలని డిఈఓ సిహెచ్.వి. జనార్ధన్ రావు అన్నారు. గురువారం జడ్పిహెచ్ఎస్ నుస్తులాపూర్ పాఠశాలలో 2వ ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ ఎఫ్ఎల్ఎన్(తొలిమెట్టు) సమావేశానికి ముఖ్య అతిథులుగా డిఈఓ సిహెచ్.వి. జనార్ధన్ రావు హజరై మాట్లాడుతూ.... ప్రాథమిక స్థాయిలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులలో సంపూర్ణ లక్ష్యాలను సాధించుటకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ కె. అశోక్ రెడ్డి, ఏమ్ఈవో కె. శ్రీనివాస్ రెడ్డి, మండల నోడల్ అధికారి పి. రాజభాను చంద్రప్రకాష్, పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం సిహెచ్ లక్ష్మణ్ రావు, సిఆర్‌పి రాజ్‌కుమార్, రిసోర్స్ పర్సన్లు బి. కరుణాకర్, శేఖర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నైతిక విలువలు అభివృద్ధికి బాటలు వేస్తాయి

- కరీంనగర్ సిపి సత్యనారాయణ





**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** సమాజంలో నైతిక విలువలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, అభివృద్ధికి బాటలు వేస్తాయని కరీంనగర్ సిపి సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఎతికల్ కెరియర్ గైడెన్స్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధనకు శ్రమించి విజయాలను నమోదు చేసి ఖ్యాతి ఘడించాలన్నారు. సమాజంలో వెలువడుతున్న మార్పులకు అనుగుణంగా విద్యా సంస్థలు విద్యార్థులకు భోదన అందిస్తున్నారని అదే రీతిలో వారికి నైతిక విలువల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. నైతిక విలువలతో కార్యకలాపాలు చేపట్టిన వారికి విజయాలు వెంబడిస్తాయని, ఉత్తమ స్థానాలను చూకూర్చుతుందని అభిప్రాయడ్డారు. పురాతన కాలంలో నైతిక విలువలకు ప్రత్యేక చోటు ఉందని తెలిపారు. వాటిని ఎప్పటికప్పుడు విశ్లేషించి అమలు పర్చినట్లైతే విశేష ఫలితాలు పొందుతామని చెప్పారు. సమాజంలో చోటు చేసుకునేటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, మోసపూరిత సంఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చునని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలు నైతిక విలువలకు పర్యాయపదం అని, విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి విలువలతో కూడిన విద్యను అందించడం గొప్ప విషయమని, ప్రతి ఒక్కరు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా ఉండాలని చెప్పారు. అనంతరం విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలతో పాటు సమాజంలో గుర్తింపు పొందే విధంగా ప్రత్యేకతను తెలియపర్చడానికై నైతిక విలువలను విధిగా పాటించాలని అభిప్రాయపడ్డారు. నేడు సమాజానికి యువత ద్వారా చేయూత అవసరమని ప్రత్యేకంగా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని, సమాజంలో చోటు చేసుకునేటువంటి వివిధ అభివృద్ధి ఆటంక పరిణామాలను తొలగించాలని అందుకుగాను నైతిక విలువలను వాడుకోవాలని చెప్పారు. వివిధ విలువలను వాడుకోవాలని చెప్పారు. వివిధ సందర్భాలలో విద్యార్థులకు నైతిక విలువల ద్వారా జరిగేటువంటి లాభాల గురించి తెలియజేయడం జరిగిందని తెలిపారు. అవగాహన సదస్సులో భాగంగా నిర్వహించబడిన పలు ప్రతిభా పాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్, శాతవాహన యూనివర్సిటి పూర్వపు రిజిస్ట్రార్ రాజు, సిఎ శ్రీధర్, సిఈవో యశోరామ్, ఫయాజ్, కార్పోరేట్ బ్రేవర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.